# HANNA KRUPA

Christian Devotional Monthly Magazine

సంపుటి : 7 సంచిక : 7

ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| బ్రాహ్మణ పూజారి..... | పరవస్తు | 4 |
| నిత్యజీవజలము | నిత్యజీవజలము మాసపత్రిక సౌజన్యంతో | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| మహాయజ్ఞము | రెవ.డా॥బి.శాంసన్, చెన్నై | |
| | రెవ.డా॥పి.జె.పంచరత్నం, నంద్యాల | 10 |
| అత్యంత ప్రియమైన అమ్మ | శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాద్ | 12 |
| మదర్ తెరీసా | శ్రీయడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| సాక్ష్యము | శ్రీమతి ఉమాలక్ష్మణరావు, త్రివేంద్రం | 18 |
| సమాధి చేయుటా?.... | శ్రీ డేవిడ్ మింగ్స్, బైబిల్ ఉపదేశిని, చెన్నై | 19 |
| అమ్మాయిని ఏడిపించాలని | డా॥పి.సతీష్‌కుమార్, హైదరాబాద్ | 20 |
| దేవుడు నమ్మదగినవాడు | శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్ | 21 |
| Christians the.... | Rev. Dr. P.J.Pancharatnam, Nandhyal | 23 |
| డిసెంబర్ నెల ప్రశ్న | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 25 |
| సాక్ష్యము | పాస్టర్ రెబ్బా ప్రసాదరావు, రేపల్లె | 26 |
| సువార్తలలోని యేసు కథ | కొడవటికంటి | 27 |
| సాక్ష్యము | సుదీప్త కుమార్ నాయక్, ఒరిస్సా | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**చిరునామా :**

**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్

**హన్నాకృప**

పోస్ట్‌బాక్స్ - 51, 54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట,

6వ లైను, ఒంగోలు- 1.


హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక


Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Cell : 9908822365

Hon. Editor :

**A.N.R. Zakkam**

D.G.M., SOMA Enterprises, Rajasthan

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital

Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur



ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

సెల్: 9866716506

సంపాదకీయం

# నా కుటుంబము

దేవుడు తన ప్రజలకు ధర్మశాస్త్రాని మోషే ద్వారా అనుగ్రహించినప్పుడు మొదటిగా పది ఆజ్ఞలను ఇచ్చాడు. వీటిలో నాలుగు దేవునికి మానవునికి సంబంధించినవి. ఆరు మానవులకు, తోటి మానవులకు సంబంధించినవి.

పది ఆజ్ఞలను రెండుగా చేశాడు. 1) నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమింపవలెను. 2) నిన్నువలె నీ పొరుగు వాని ప్రేమింపపలెను.

మరలా ఇందులో మొదటిది కుటుంబ వ్యవస్థకు సంబంధించినది. నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తల్లిని నీ తండ్రిని సన్మానించుము అని నిర్గమకాండంలో వుంటే, లేవీయకాండం వచ్చేటప్పటికి ఇరవైయ్యవ అధ్యాయం అయిదవ వచనంలో తండ్రి చేసిన పాపమునకు నేను వానికిని వాని కుటుంబమునకు విరోధినవుతాను అన్నాడు. ఎనిమిదవ వచనములో 'మీరు నా కట్టడలను అనుసరించి వాటిని అనుసరింపవలెను. నేను మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను' అని అన్నాడు.

ఎవడు తన తల్లినైనను తండ్రినైనను దూషించునో వానికి మరణ శిక్ష విధింపవలెను. వాడు తన తండ్రినో తల్లినో దూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు. తల్లిదండ్రుల విషయము బిడ్డలకు ఎంత నిర్దిష్టమైన ఆజ్ఞ ఇవ్వబడిందో గమనించండి. తల్లిదండ్రులు మంచివారా? చెడ్డవారా? అని కాదు. మనల్ని భయపెట్టటానికి వ్రాయబడింది కాదు. ఇందులో పాతనిబంధన కాలము, క్రొత్త నిబంధన కాలము అని లేదు. బైబిలు అన్ని తరములకు ఒక్కటే. ఏ ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను సన్మానిస్తారో ఆ యింట్లో దేవుని దీవెన నిలచి వుంటుంది.

నాకు తెలిసినంత వరకు, గమనించినంత వరకు తల్లి తండ్రులను గౌరవించిన (తల్లి, తండ్రి మంచివారు కాకపోయినా, మర్యాదస్తులు కాకపోయినా, తండ్రి త్రాగుబోతు అయినా, తల్లి తిట్టుబోతు అయినా) బిడ్డలు చదువులోను, ఆరోగ్యములోను ఆశీర్వదించబడి వున్నారు. వృద్ధులైన, అస్వస్థులైన తల్లిదండ్రులు నీ ఇంట్లో వుంటే వారికి సేవ చేసినందువలన నీకు దీవెన కలుగుతుంది. నీ దీవెనకు వారే కారకులౌతారు.

నీ చుట్టుప్రక్కల బీదలు లేకుంటే నీవు ఎవరిని కటాక్షిస్తావు? నీ ఆపదల కాలములో యెహోవా నిన్ను ఎలా తప్పిస్తాడు? కాబట్టి మన దగ్గరకు వచ్చే ప్రతి బీదవాడు మనకు మేలు చేసేవాడైయున్నాడు. అలానే మన తల్లి దండ్రులు ఎంతకాలం మన కుటుంబమంలో వుంటారో అంతకాలం మనకు ఆయుష్షు పెంచబడుతుంది.

నేను అమెరికాలో ఒక సంపన్నుని ఇంటికి వెళ్ళి చాలాసేపు మాట్లాడుతూ బయటకు వచ్చి కారు ఎక్కి 'మరిచి పోయాను మీ తల్లిదండ్రులను చూపించలేదే?' అని అడిగాను. అతను ఏడుపుముఖం పెట్టి నావైపు చూచి 'మీ దేశస్తులు ఆశీర్వదింపబడినవారు. మీ తల్లిదండ్రులు మీ యింట్లో నివశించి మరణిస్తారు. కాని మేము మా తల్లి దండ్రులు వృద్ధులైనప్పుడు ఇంట్లో నుండి పంపించివేస్తాము' అని చెప్పాడు.

అందువలననే తల్లిదండ్రులు ఎంత వృద్ధులైనా వారి పని వారే బహు భారంగా, విచారంగా చేసుకుంటారు. ఎందుకంటే వారి పని వారు చేసుకోలేని స్థితి వారికి వస్తే అదే వారి మరణదినం. అంటే ఆ తల్లిదండ్రులను వారు తీసికొని వెళ్ళి పెద్దల కొరకై ఏర్పాటు చేయబడిన గృహములలో వదలి వచ్చి వీలునప్పుడు పోయి మర్యాద కొరకై పలకరించి వస్తారు.

"శపించుట వానికి ప్రీతి గనుక అది వాని మీదికి వచ్చి యున్నది. దీవెనయందు వానికిష్టములేదు గనుక అది వానికి దూరమాయెను" కీర్తన 109:17.

# బ్రాహ్మణ పూజారి సత్యాన్వేషణ



**" విహ్వ్య గోప్తారాం మహక్యాదధిన కర్యుంతి హన్వా యాన పర్యతాసీన్ "**

నీవు దేవునికి దశమభాగము ఇచ్చుటలో వెనుకంజ వేయుచున్నావు గనుక వందల కొలది డబ్బు వైద్యులకు, మందులకు పోయుచున్నావు. నీకు బుద్ధి ఎప్పుడు వస్తుంది? దేవుడు నీకు రోగములిచ్చి మొత్తిననూ బుద్ధి రాకుండ వుంది. దేవుడు నిన్ను సమస్యలతో మొత్తుచున్నాడేమో? ఈ క్షణము నుండే నీవు దేవునికివ్వడమనేది నేర్చుకో. ఉపవాసముండుము, పశ్చాత్తాపముతో కన్నీరు కార్చి ప్రార్ధనచేసి నీ తప్పు ఒప్పుకొని దానిని విడిచి దేవునికియ్యుము. అప్పుడు దేవుడు నీకు ఇచ్చును.

విశ్వాసీ! దేవుని పరిశుద్ధ జనాంగమా! సారెపతు గ్రామములో కడు బీద విధవరాలు తనకులేని స్థితిలో దైవజనుడైన ఏలియాకు ప్రధమంగా ఇచ్చింది. తత్ఫలితంగా ఆమెయు, ఆమె యింటిలోనున్న వారందరును దేవుడు భూమి మీద వర్షము కురిపించి పొలములో పంటలు పండించి ఆ పంట గోధుమలు కొట్లలోకి వచ్చువరకు ఆమె పిండి చెల్లిపోలేదు, నూనె యింకిపోలేదు. అంతేగాక ఆమె కుమారుని వ్యాధి దైవజనుని ప్రార్ధన ద్వారా దేవుడు స్వస్థపరచెను. నీవు స్వస్థత గోరుచున్నావా? నీ సమస్య పరిష్కారమగు మార్గము అన్వేషించుచున్నావా? నీవు శ్రమలోనున్నావా? లేమిలో వున్నావా? నీ పరిస్థితి యేమైనను సారెపతు వివధవరాలివలె మొట్టమొదట దేవునికియ్యుము. అప్పుడు దేవుడు నీకు సమృద్ధిగా ఇచ్చును. దేవుని కార్యము నీ జీవితములో చూడాలంటే నీవు భూమిలో పాతిపెట్టుకున్నావేమో? అందుకే నీగతి ఇలా ఉందని తెలుసుకో. మరికొంతమందికి అవే తలాంతులిచ్చాడు. వాళ్ళు వ్యాపారము చేసి, లాభం పొంది, భళిరా అనిపించు కున్నారు. వాళ్ళూ నీవలె పాతిపెట్టుకోలేదు. నీ దశాంశము, నీ ప్రధమఫలము దేవునికిచ్చినప్పుడు నీకు పదింతలు కలిమి కలుగుతుందని ఇప్పటికైనా తెలుసుకో.

ఒకసారి నేను ఒక చర్చిలో రాత్రి సమయమందు ఉపవాస ప్రార్ధనసభలో వున్నాను. పాటలు ముగిసిన తరువాత అందరూ కానుకలు వేయు సమయం వచ్చింది. ఇంట్లో నుండి నేను గుడికి ప్రయాణమైనప్పుడు ఇంట్లో ఐదు రూపాయలు మాత్రమే వున్నాయి. నేను లెక్క ప్రారంభించాను. మా ఇంటి నుండి చర్చికి వెళ్ళాలంటే 1-80 పైసలు బస్సుటిక్కెట్టు. అందుకని రానుపోను సరిపడ నాలుగు రూపాయలు తీసుకొని ఒక్క రూపాయి ఇంట్లో పెట్టి వచ్చాను. ఇంట్లో ఒక్క పైసా లేనందువల్ల మరుసటి రోజు కొరకు ఇంట్లో విడిచి వచ్చాను. బస్సులో టిక్కెట్టు కొరకు 2 రూపాయల నోటు ఇస్తే పావలా ఇవ్వడం కోసం ఐదుపైసలు చిల్లర అడిగాడు. నా దగ్గరలేదని చెప్పాను. అతను తరువాత ఇస్తానని చెప్పి టిక్కెట్టు నా చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. బస్సులో కూర్చున్నానేగాని నా మనసు పరిపరివిధాల ఆలోచిస్తున్నది. ఇంటి దగ్గర ఒక్క రూపాయే ఉన్నదే, మరి రేపటి దినమెలా గడుస్తుంది? నేను బస్సులో కాకుండా సైకిలుపై వచ్చియుంటే ఐదు రూపాయలు మిగిలి యుండేవి కదా? కాని 30 కిలోమీటర్లు నేను సైకిలు తొక్కగలనా? ఉపవాసముతో బలహీనంగా వున్నాను గదా? ఎంతపని జరిగింది. పోనీ గుడికి రాకుండా వుండివుంటే, అబ్బో ఇంకేమైనా వుందా? ప్రభువు మొత్తడూ? రేపాదివారం గుడికెలా వస్తాం? టిక్కెట్టుకు డబ్బులేదు కదా? రేపు గుడిలో నేను, రెబెకా, నా కుమారులు అంతా కలసి కానుక వేయడానికి ఏముంది మా దగ్గర? అనే దీర్ఘమైన ఆలోచనలో పడ్డాను. ఈ లోగా నేను దిగవలసిన స్టేజి వచ్చింది. కండక్టర్ కేకతో తృళ్ళిపడి లేచి బస్సు దిగాను. వాడివ్వవలసిన ఇరవై పైసలు ఇవ్వలేదు. నేను అడగటం మర్చిపోయాను. బస్సు కదిలాక అయ్యో నా ఇరవై పైసలు కండక్టరు దగ్గర ఉండి పోయాయని గుర్తుకొచ్చింది. దిగులుతో కాళ్ళీడ్చుకుంటూ చర్చిలో ప్రవేశించాను. ఐదు నిమిషాలకు పాటలు ప్రారంభించారు. కానుక వేసే సమయం వచ్చింది. అందరూ కానుకలు వేయడానికి లేచి వెళ్తున్నారు. నేనేమో కళ్ళు మూసుకొని నా స్థలంలోనే కూర్చుని ఆలోచిస్తున్నాను. నా జేబులో రెండు రూపాయల నోటు ఒకటే వుంది. అది కానుక వేసినట్లయితే నా బస్ చార్జికి డబ్బులుండవు. కానుక వేయకపోతే ప్రభువుకి కోపం వస్తుంది. నా వద్ద ఐదు రూపాయలు మాత్రమే వున్నాయని ప్రభువుకు తెలియదా?

నేనేం పొరపాటు చేశాను? ఇంట్లో అసలా రూపాయి విడిచి పెట్టకుండా నాతో తెచ్చుకుంటే ఎంతబాగుండు. ఆ రూపాయి దేవునికి కానుకగా వేసియుండేవాడివి కదా? ప్రభువా! ఈ పాడు బుద్ధి నాకెందుకు వచ్చింది? రేపటి కొరకు ఆలోచించే ఈ దుష్టబుద్ధి ఇంకా నాలోనే దాగియున్నదన్నమాట. ఈ క్షణమందే నేను ఆ దుష్టబుద్ధిని (సాతానును) యేసు నామమున సిలువ వేయుచున్నాను. మరెన్నడూ అటువంటి ఆలోచన ఆలోచించను. ప్రభువా క్షమించు అని మనస్సులోనే అనుకున్నాను. ఈ లోగా సాక్ష్యములు దేవుని వాక్యము అన్ని ముగిసిపోయినవి. ఒక్కటైనను నేను వినలేదు. గుడిలో కూర్చుని సాక్ష్యం చెప్పేవారిని, వాక్యం చెప్పే దైవజనుని నా కళ్ళతో చూస్తున్నాననేగాని నాకేమి వినబడుట లేదు.

ఇప్పుడు మీరు ఆలోచించారా? ఈ దుష్టబుద్ధి నా ఆత్మీయ జీవితాన్ని ఎంతపాడు చేసిందో? వెంటనే సారెపతు విధవరాలు జ్ఞాపకము వచ్చింది. ఆ వెంటనే కానుక పెట్టెలో కానుక వేయుచున్న లేమిలోగల కడు బీద విధవరాలు జ్ఞాపకము వచ్చినది. నాలోనున్న దుష్టబుద్ధిని సిలువవేశాను గదా? మంచిబుద్ధి నన్నపుడు ప్రేరేపించినది. దిగ్గున లేచాను. అందరూ నావైపు చూస్తున్నారు. కొంతమంది ఆశ్చర్య పోతున్నారు. గుడిలో అందరికీ నేను బాగా తెలుసు. నాకే వారందరూ తెలియదు. కానుక పెట్టె దగ్గరకు వెళ్ళి జేబులోవున్న రెండు రూపాయలు కానుక పెట్టెలోవేసి, పదిహేను కిలోమీటర్లు ఈ రోజు ప్రభువు కొరకు నడుస్తూ ఇంటికి చేరతాను. రాత్రి ఒంటిగంటకు ఇంటికి చేరవచ్చు అని ఆలోచించుకుంటూ కానుక పెట్టె వద్ద నుండి నేను కూర్చున్న స్థలంవైపు వస్తూ తలెత్తి మనుష్యుల వైపు చూశాను. ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని నావైపు చూస్తు గుడిలో అందరూ నవ్వుకుంటున్నారు. నాకు అదోలా అనిపించింది. ఆ ఏడ్చారులే, వీళ్ళలో దుష్టబుద్ధులు లేవా? వీళ్ళలో వున్న దుష్టబుద్ధుల్ని సిలువ వేశారా? ఆ.. పోనీ నవ్వుకోనిలే, ఈ లోకంతో మనకేం పని? నేను పదిహేను కిలోమీటర్లు ప్రభువు కొరకే రాత్రి నడుస్తాను. నవ్విన వాళ్ళంతా నాతో నడువగలరా? వీళ్ళెందుకు నవ్వుచున్నారంటే కానుక సమయం కాని సమయంలో వేశాను గనుక. ఈ ఆలోచనలో నేనుండగా ఆశీర్వాద ప్రార్థన ముగిసింది. అందరితోపాటు గుడి గేటువద్దకొచ్చాను. ఈలోగా 'అయ్యా, పరవస్తుగారూ!' అని సంఘపెద్దగారి కంఠం విని వెనుకకు తిరిగాను. 'పాస్టరుగారు మిమ్మల్ని రమ్మంటున్నారు' అంటూ నన్ను తీసుకువెళ్ళారు. ఆ కానుక పెట్టెలో నుండి 25 రూపాయలు తీసి 'పరవస్తుగారూ, మీరు చాలా దూరం నుండి వచ్చారు. ఇప్పటికే రాత్రి తొమ్మిదిన్నర కావస్తుంది మీరు ఆటోలో వెళ్ళండి' అని 25 రూపాయలు నా జేబులో బలవంతంగా పెట్టారు. నేను మనస్సులోనే దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకుంటూ వెలుపలికి వచ్చాను. జేబులోవున్న రెండు రూపాయలు బస్సు టిక్కెట్టు కొరకుంచు కున్నట్లయితే 25 రూపాయలు చూడకండి దేవుడు చేసిన కార్యమును మీరు చూడండి. రేపు ఆదివారం గుడికి బస్సు చార్జీకి డబ్బులేనందున రాలేకపోయి వుండేవారము. వెంటనే ఇందులో దశాంశము తీయాలి. ప్రియులారా! నేను రెండు రూపాయలు దేవునికిస్తే ప్రభువు నాకు పదొంతులు కలిపి ఇచ్చాడు. నీవు రెండువందలు వేస్తే రెండు వేలు దేవుడు నీకు ఇస్తాడని తెలుసుకో. నెఫ్రయిటీస్ వ్యాధితోయున్న కుమారుని మా ఇంట్లో పెట్టుకొని దేవుని మాటలు ఆయనకు చెప్తూ నలభై రోజులు ఆ యువకుని కొరకు ప్రార్థించాను. దేవుడు తన పట్ల కృప చూపి తనను స్పర్శించి తనకు సంపూర్ణ స్వస్థత అనుగ్రహించాడు. ఆ కుటుంబము ఇప్పుడైతే దేవునికి వారి రాబడి అంతటిలో దశమ భాగము చెల్లించుచున్నారు. నీవు కూడా దేవునికిచ్చి ఆయన యొద్ద నుండి పుచ్చుకొను యోగ్యతను పొందుము.

1988 జూన్ 1 నుండి వరకు నేను బహు చింతా క్రాంతుడై యుంటిని. ఎందుకనగా నా కుమారులిద్దరునూ మంచి పాఠశాలలో చేర్పించాలి. ఇద్దరికి పుస్తకాలు, రెండు రకాలైన యూనిఫారంలు మొదలగునవి కొనడానికి వెయ్యి రూపాయలు అవసరము. వెయ్యి రూపాయలు నాకు ఎలా లభిస్తాయి? అడుగుడి మీకియ్యబడును అని యేసు తన నోటితో చేసిన వాగ్దానములు స్మరణకు వచ్చినవి. ఒక కాగితము తీసుకొని టెక్స్ట్‌బుక్కు, నోట్‌బుక్స్, పెన్సిళ్ళు, రబ్బర్లు, టైలు, బెల్టులు, షూస్, నిక్కర్లు, షర్ట్‌లు, మొదలైనవన్నీ ఒకదాని తర్వాత ఒకటి ఆ కాగితము మీద వ్రాసి ప్రతి ఒక్కదానికి సుమారు వెలవేసి బట్టలు కుట్టుటకు టైలరుకు ఇవ్వవలసిన సొమ్మును కూడ అక్కడ వేసి ఒక అంచనా వేసాను. ఆ వేయబడిన అంచనా కాగితము దేవుని సన్నిధిలో పెట్టి ప్రార్థన చేయుట మొదలుపెట్టాను.

ధారావాహిక

# నిత్యజీవజలము



ఇంతవరకు మనము చరిత్ర, విజ్ఞాన శాస్త్రములు నిజమైనవిగా, నమ్మదగినదిగా చెప్పుట గమనించి యున్నాము. ఇంకా, నెరవేరిన ప్రవచనములు బైబిలును సత్యవేదముగా నిరూపించుట చూద్దాము.

దానియేలు గ్రంథము 2వ అధ్యాయంలో కల్దీయుల రాజగు నెబుకద్నెజరునకు కలిగిన స్వప్నమును గమనిస్తే అందు ఒక బ్రహ్మాండమైన ప్రతిమ మహా ప్రకాశమును భయంకరమైన రూపమునుగలదై కనిపించెను. దాని శిరస్సు మేలిమి బంగారుమయమై యుండెను. ఇది బబులోను రాజ్యమును సూచించుచున్నది. దాని రొమ్మును, భుజములును వెండివి. ఈ భాగము పర్షియా రాజ్యమును సూచించుచున్నది. ఈ ప్రతిమ ఉదరము, తొడలు ఇత్తడివి. ఈ భాగము గ్రీకు రాజ్యమును సూచించుచున్నది. మోకాళ్ళు ఇనుపవియు, పాదములలో ఒకటి ఇనుపదియు, ఒకటి మట్టిదియు అయివున్నవి. ఈ ఇనుప కాళ్ళు రోమా సామ్రాజ్యమును, రెండు పాదములు రోమా సామ్రాజ్యము రెండు భాగములుగా విడిపోవుటను సూచించుచున్నది. ఇదే అధ్యాయము 44వ వచనములో 'పరలోకరాజ్యమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును దానికెన్నటికిని నాశనము కలుగదు... అది యుగయుగముల వరకు నిలుచును" అన్న ప్రవచనము జరగబోవు దేవుని రాజ్యస్థాపనను సూచించు చున్నది.

అలాగే యెహెజ్కేలు 26:3-5, క్రీస్తుకు పూర్వము 4,5 శతాబ్దములలో తూరు పట్టణము చాలా గొప్పది. ఇక్కడి ప్రజలు సముద్ర వ్యాపారములుచేసి విస్తారముగా ధనమార్జించిరి. చాలా ధనసంపాదనగల దేశము గనుక పట్టణము చుట్టూ ఒక గట్టి గోడ నిర్మించుకున్నారు. ఈ పట్టణములో ఎంతధనము ఉన్నదో అంత పాపభూయిష్ట మైనది. అందుకే ప్రభువు వాక్కు యెహెజ్కేలు ద్వారా ప్రవచించబడినది ఏమనగా, 'తూరు పట్టణమా, నేను నీకు విరోధినైతిని, సముద్రము దాని తరంగములను పొంగజేయు రీతిగా నేను అనేక జనములను నీ మీదికి రప్పించెదను. వారు వచ్చి తూరు యొక్క ప్రాకారము లను, కోట గోడలను కూల్చి పడగొట్టెదరు. నేను దాని మీదనున్న మంటిని తుడిచి వేసెదను. దానినివట్టి బండగా చేసెదను...' ఇంకా 12-14 వచనములలో 'వారు నీ ఐశ్వర్యమును దోచుకుందురు, నీ వర్తకమును అపహసించెదరు. నిన్ను వట్టి బండగా చేతును, వలలుపరచుకొనుటకు చోటగుదువు. నీవు ఇక కట్టబడక యుందువు'. ఈ ప్రవచనము నెరవేరునట్లు నెబుకద్నెజరు తూరు యొక్క ప్రాకారములను, కోట గోడలను పడగొట్టి దానిని వశపరచు కున్నాడు. అయితే ఈ లోపే ప్రజలు తమ ఐశ్వర్యమును, కలప, రాళ్ళు మొదలగు వాటిని తూరు పట్టణము నుండి ఒక కిలోమీటరు పడమరకు సముద్రములోనున్న ఎత్తైన ప్రదేశమునకు దాటవేసిరి. ఈ విధముగా ప్రవచన సగభాగము నెరవేరినది. సరిగ్గా 200 సంవత్సరములైన తర్వాత గ్రీసు దేశస్థుడైన అలగ్జాండరు తూరు దేశమును లొంగిపొమ్మని కబురు పంపగా వారు దానికి అంగీకరించ లేదు. అప్పుడు అలెగ్జాండరు సముద్రములోని ఆ ఎత్తైన ప్రాంతమునకు క్రొత్తగా ఒక దారి నిర్మించుకొని సైన్యముతో లోనికి ప్రవేశించి సమస్త ఆస్తులను, కలపను, రాళ్ళను సముద్రములో ముంచి వేసెను. ఇప్పుడు ప్రవచన నెరవేర్పుగా ధ్వంసము కాబడిన పట్టణము తిరిగి కట్టబడలేదు. మత్స్యకారులు ఆ శిధిల పట్టణము దగ్గర తమ వలలను ఆరవేసుకొనుచున్నారు. తూరు పట్టణమునకు ఉత్తరమున మరియొక పురాతనమైన సీదోను అను పట్టణము ఉంది యెహెజ్కేలు 28వ అధ్యాయములోని ప్రవచనము సీదోను పట్టణము పూర్తిగా నాశనమగునని లేదు. అయితే తెగులు, రక్తపాతము జరుగునని ప్రవచింపబడెను. ఆలాగే అనేక మార్లు ఈ పట్టణమునకు జరిగినను అది ఇప్పటికీ నిలిచి యున్నది.

యూదులను గురించిన ప్రవచనము ఇలా వుంది 'మీకు మేలు చేయుచూ మిమ్మును విస్తరింప జేయుటకు మీ దేవుడైన యెహోవా మీ యందు ఎలా సంతోషించెనో అట్లు మిమ్మును నశింపజేయుటకును మిమ్ము సంహరించుటకును యెహోవా సంతోషించును గనుక నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశిం చుచున్న దేశములో నుండి పెల్లగింపబడుదువు. దేశము యొక్క ఈ కొన మొదలుకొని ఆ కొన వరకును సమస్త జనముల లోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును... ఆ జనములలో నీకు నెమ్మది కలుగదు నీ అరికాలికి విశ్రాంతి కలుగదు' ద్వితీ. 28:63-65. ఈ ప్రవచనము అష్షూరీయులు బబులో

నుకు ఇశ్రాయేలీయులను చెరగొనిపోబడుట ద్వారా, చివరిగా క్రీ॥శ॥ 70 సం॥లో రోమనుల ద్వారా యెరూషలేము పతనము కాబడినది. చరిత్రకారుడైన జోసెఫస్ ఏమంటాడంటే క్రీస్తుశకము మొదటి శతాబ్దములో యూదులు లేని దేశము ప్రపంచంలో ఏదీ లేదట.

యూదులను గురించి యెహెజ్కేలు 36వ అధ్యాయంలో ఈ విధంగా ఉంది. "నేను అన్యజనులలో నుండి మిమ్మును తోడుకొని, ఆయా దేశాలలో నుండి సమకూర్చి, మీ స్వదేశము లోనికి మిమ్మును రప్పించెదను... నేను మీ పితరుల కిచ్చిన దేశములో మీరు నివశించెదరు. మీరు నా జనులై యుందురు. నేను మీ దేవుడనై యుందును... మీ దోషముల వలన మీకు కలిగిన అపవిత్రతను తీసివేసి మీ పట్టణములలో నివసింప చేయుచున్నాడు పాడైపోయిన స్థలములు మరల కట్టబడును. మార్గస్థుల దృష్టికి పాడుగాను, నిర్జనముగాను అగుపడిన భూమి సేద్యము చేయబడును. పాడైన భూమి ఏదెను వనమువలె ఆయెననియు జనులు చెప్పుదరు. అప్పుడు యెహోవానైన నేను పాడైపోయిన స్థలములను కట్టువాడననియు, పాడైపోయిన స్థలములలో చెట్లను నాటువాడననియు మీ చుట్టు శేషించిన అన్యజనులు తెలుసుకొందురు. యెహోవానైన నేను మాటయిచ్చి యున్నాను. నేను దాని నెరవేర్తును". యెహెజ్కేలు 36:26-28, 33-36. అందుకే యేసుక్రీస్తు వారి ఆరోహణ సమయంలో తన శిష్యులు "ప్రభువా, ఈ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా?" (అపొ.కా. 1:6) అని అడిగారు. మొదటి ప్రపంచయుద్ధంలో ఇశ్రాయేలీయులు తిరిగి పాలస్తీన దేశము నకు తిరిగి వచ్చుటకు నాంధి పలికినది. ఆ దినములలో బ్రిటీషు యుద్ధ కర్మాగారంలో 'ఎసిటొన్' అను రసాయన పదార్థం లేకపోవటం వలన యుద్ధములో బ్రిటీష్ వారికి కొంత కష్టము కలుగుచుండెను. ఆ సమయంలో డా॥ఛైమ్‌వీజ్‌మాన్ అను యూదు రసాయన శాస్త్రవేత్తను బ్రిటీషు ఆఫీసర్స్ కలిసి ఆయనను సహాయం అర్థింపగా అందుకు తగిన విధంగా వారికి సహాయం చేశాడు. ఈలాంటి విజయమునకు సహాయ పడిన డా॥ వీజ్‌మాన్‌ను తగిన విధంగా సత్కరించాలని బ్రిటీషు అధికారులు తలచు చుండగా ఆయన తనకై ఏది కోరుకొనక తన యూదు ప్రజలకు, అనేక సం॥లుగా పర రాజుల క్రింద అనేక బాదలు అనుభవించిన తన ప్రజలకు ఒక మంచి నిరీక్షణ దొరుకునట్లు చేయుమని వారిని అడిగాడు. అప్పటి ఆయన ప్రార్థన నెరవేరి 1917 నవంబరు 2వ తేదిన బాల్‌ఫోర్ డిక్లరేషన్ చేయబడి 'పాలస్తీన' యూదుల గృహంగా మార్చబడుటకు రూపించబడినది.

అవును, 400 సం॥ల పూర్వము తండ్రియైన అబ్రాహాముకు కలిగిన పిలుపు అసమానమైనది. మోషే నాయకత్వంలో, ఐగుప్తు రాజైన ఫరో బానిసత్వం నుండి ఇశ్రాయేలీయులను విడిపింపబడుట మరియొక అద్భుతము. ఇశ్రాయేలు ప్రవక్తలు దేవుని ప్రేరణ ద్వారా వ్రాయబడిన పరిశుద్ధ గ్రంథము ఒక అద్భుతము. ఈ దినములలో తిరిగి ఇశ్రాయేలీయులు వారి స్వదేశము చేరి రాజ్యమేర్పరచుకొనుట మరియొక అద్భుతం. ఇన్ని అద్భుతాలలో, ఇన్ని నిజాలతో, ఇన్ని ఋజువులతో నిండియున్న ఈ పరిశుద్ధ గ్రంథముకంటే అతీతుడు ఆ పరిశుద్ధ గ్రంథము యొక్క దేవుడే. ఈ పరిశుద్ధ గ్రంథమంతా చెప్పేది రక్షణను గురించే. ఇంకా చెప్పాలంటే ఈ గ్రంథములోని సమాచారం అంతా రక్షణ కర్త (తండ్రియైన దేవుడు), రక్షణ మార్గము (యేసుక్రీస్తు), రక్షణ వారసులను (మానవులు) గురించే వ్రాయబడింది. మీరు గమనించే వుంటారు – పాత నిబంధన వర్తమానం సీనాయి కొండ ప్రాముఖ్యతను ప్రచురిస్తుంది. పాత నిబంధనలో ఐగుప్తు దాసత్వము నుండి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మోషే (నిర్గ.3:10 కాగా రమ్ము నిన్ను ఫరో యొద్దకు పంపెదను ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెను.. నీవు ఈ ప్రజలను తోడుకొని వచ్చిన తర్వాత, మీరు ఈ పర్వతము మీద దేవుని సేవించెదరు). నూతన నిబంధనలో పాప దాస్యము నుండి ఇచ్చిన స్వాతంత్ర్యమును (గలతీ.5:1 ఈ స్వాతంత్ర్యం అనుగ్రహించి క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు) గురించి చదువుకుంటాము. ఇంకా గమనించారా! పాత నిబంధన 'దేవుని'తో ప్రారంభమైతే (ఆది.1:1, ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను). క్రొత్త నిబంధన క్రీస్తుతో ప్రారంభమవుతుంది, (మత్తయి 1:1, అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి). పాతనిబంధనలో ఏర్పరచబడిన సంఘమును గురించి, యుగములను, చరిత్రలను చేసిన ఆ దేవుడు యుగములకు ముందు, యుగముల తర్వాత వున్నవాడునైయున్నాడు (నిర్గమ. 3:14 నేను ఉన్నవాడను అనువాడనై యున్నాను).

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

కనుకనే నూతన పురుషుడు పాపము చేయడు గాని మనలో ఉన్న ప్రాచీన పురుషుడు మనలను పాపములో పడవేస్తుంటాడు. కనుక విశ్వాసులు కూడా పాపము చేస్తుంటారు. దానికి తీర్పు తీర్చబడతారు. కుమారుని యందు విశ్వాసించిన వాడు నిత్యజీవము గలవాడు. మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడు. మరలా జీవములో నుండి మరణములోనికి రాడు. అది అసంభవము. ఏదేను తోటలో ఆదాము పాపము చేసిన తరువాత, అతనిని తోటలో నుండి వెళ్ళగొట్టే ముందు పలికిన మాటను పరిశీలించండి. "కాబట్టి అతడు ఒకవేళ తన చేయ్యి చాచి జీవవృక్ష ఫలములను కూడ తీసికొని తిని నిరంచరము జీవించునేమో" అని వెళ్ళగొట్టాడు. ఏం**?** దేవుడు తింటే మాత్రము చంపలేడా**?** చంపడు. తన నైజమునకు విరుద్ధంగా దేవుడు ఏది చేయడు. జీవవృక్ష ఫలమనకు ఆ గుణము దేవుడు పెట్టాడు. దానిని తీసివేయడు. అలాగే నిత్యజీవము అంటే ఎల్లప్పుడు వుండేది. దానిని దేవుడు తీసివేయడు. మన దేవుడు ఒకసారి ఇచ్చి మళ్ళీ తీసుకొనడు. మన అల్ప బుద్ధితో దేవుని నైజమును (జ్ఞానమును) తెలిసికొనలేక పోతున్నాము. అందుకే పౌలు "దేవుని గూర్చిన జ్ఞానము కొందరికి లేదు" (1 కొరింధీ 15:34) అని వ్రాశాడు (హూషేయ 4:6, 6:3).

విశ్వాసులమైనప్పటికి మనలో తప్పిదములు ఉంటునే ఉన్నవి. అయినప్పటికి మనము యోనా లాగా, తప్పిపోయిన కుమారుని చరిత్రలో పెద్దకుమారుని లాగా ఆలోచిస్తుంటాము. కాని పరమతండ్రి అపారమైన ఆశ్చర్యకరమైన ప్రేమ (అంటే మనకంతు పట్టని ప్రేమ) కలిగిన దేవుడు కుమారులను వారి తప్పులను బట్టి శిక్షిస్తాడే గాని నశింపజేయడు. (కీర్తనలు 89:30-34) అందుకే తన కుమారుని మన కొరకు బలి చేసింది.

ఆత్మ ద్వారా తిరిగి జన్మింపబడ్డాము. మనము దేవుని కుమారులము అనే వచనములలో ఈ సత్యము తెలియ బడుతుంది. మన దేహములు రూపాంతరం పొంది పూర్తి విముక్తి పొందేంత వరకు పరిశుద్ధాత్ముని ద్వారా భద్రపరచబడి యుగయుగములకు రక్షణ కలిగి యున్నాము. కనుక మన రక్షణ శాశ్వతముగా భద్రపరచియున్నది (అపొకా 13:38-39, ఎఫెస్సి 1:7, యోహాను 5:24, 1పేతురు 1:23, యోహాను 1:12, గలతి 3:26, ఎఫెసీ.1:13-14, ఫిలిప్పీ.3:21). ఈ వచనములన్ని దయచేసి చదవండి.

ముందు చెప్పినట్లుగా నిత్యజీవము క్రీస్తు నీతి మనకు జమ చేయుటవలన బహుమానముగా (దానము) యివ్వ బడినది. ఇప్పుడు ప్రతి ఫలము అనే విషయాన్ని ఇంకా ఆలోచించినట్లయితే మనము భూలోకములో క్రైస్తవులముగా జీవించిన జీవితమంతా క్రీస్తు న్యాయ పీఠము యెదుట పరిగణలోనికి వస్తుంది. పౌలు భక్తుడు క్రైస్తవ జీవితమును బహుమతి కొరకై పరిగెత్తే పందేంగా పోల్చాడు. తాను అక్షయ కిరీటము పొందుటకై పరుగెత్తుచున్నాను అని వ్రాసాడు. ఈ పరుగు పందెములో జయం పొందే వారందరు ఈ విధమైన ఫలము పొందుతారని 1కొరింధీ.9:24-27 వచనాలలో వివరించబడినది. ఈ కిరీటము క్రీస్తు వెయ్యేళ్ళ పరిపాలనలో విశ్వాసులు పొందే ఇతర కిరీటాలవలె ఇవ్వబడుతుంది. (1థెస్స.2:19, 2తిమోతి 4:8, యాకోబు 1:12, 1పేతురు 5:2-4, ప్రకటన 2:10, 2:27, 3:21, 20:4-6). ముందు చదువబోయే విషయాలు ఇంకా బాగా వివరిస్తాయి. జయించిన విశ్వాసులు ఆయన రూపం ధరిస్తారు. ఆయనతో వెయ్యేళ్ళు పరిపాలిస్తారు. ఇది మానవుని సృష్టించుటలో దేవుని ముఖ్యఉద్దేశ్యమును పూర్తి చేస్తుంది. దాని తరువాత ప్రకటన 22లో చెప్పబడిన సంగతులు చోటు చేసుకుంటాయి. ( ఆది. 1:26, కీర్తన 8:4-6) ఈ భాగ్యమును పొందుటకై మోషే భక్తుడు ఐగుప్తులోని గొప్ప భోగమును విసర్జించి క్రీస్తు నిమిత్తమైన నిందే గొప్ప భాగ్యమని ఎంచుకున్నాడు. హెబ్రీ 11:24-26, 1కొరింధీ.6:24,27లో పౌలు భక్తుడు తాను భ్రష్టుడనై పోతానేమోనని తన శరీరమును నలుగగొట్టి లోబరుచుకొనుచున్నాను అని వ్రాసాడు. కాని ఉచితంగా పొందే నిత్యజీవమనే బహుమానమును గూర్చి కాదు. తాను నిత్యజీవము కొరకు పోరాడుట లేదు. తాను ప్రభువును అంగీకరించినప్పుడే ఆ నిత్యజీవము పొందాడు. నేను ఇప్పుడు చనిపోతే ప్రభువుతో ఉంటానని చెప్పాడు. అయితే ఇప్పుడు

క్రైస్తవ జీవితంలో అక్షయ కిరీటము పొందుటకు పరిగెత్తుచున్నాడు. దీనిని విశ్వాసులలో అనేక మంది పౌలు నిత్యజీవమును పోగొట్టుకుంటాడేమోనని పరుగెత్తుచున్నాడని తప్పుగా అర్థంచేసుకుంటారు.

రాబోవు రాజ్యము గురించి పాత నిబంధనలో ప్రవచనములుగా చెప్పబడినవి. అది గొప్ప ఆశీర్వాదముగా పొందగలము అని చెప్పబడినది. భూగోళము శాపవిముక్తి పొంది మెస్సయ్య ఏలుబడిలోనికి వెయ్యేండ్ల పరిపాలన లోనికి వచ్చును అని చెప్పబడినది (యెషయా 2:1–4, 11:1–10, 24:23). దీనినే యూదులు పునరుత్థానము తరువాత దేవుని యొక్క తీర్పు పొందుతారని నమ్ముతారు. ఇదే నిత్యజీవమని వారి నమ్మకం (దాని. 12:2). ఇక్కడ మనం గమనించవలసిన విషయమేమంటే నిత్యజీవం అనే మాటకు లేఖనములలో చాలా అర్థాలు కలవు. గ్రీకు, హెబ్రూ భాషలలో "అంతములేని" మరియు "నిత్యజీవము" అని పూర్తిగా అర్థమిచ్చే మాటలు లేవు. హెబ్రూ భాషలోని "ఓలము" అని మరియు గ్రీకు భాషలలోని "అయోనియస్" అనే మాటలు నిత్యజీవము, కాలము లేని యుగము అనే అర్థమిస్తాయి. ఈ మాటలు సందర్భానుసారముగా అనువర్తించుకొవాలి. "యుగము" అని వ్రాయబడినప్పుడు దానికి కాలపరిమితివుంది. కొన్నివేల సంవత్సరాలైతే ఒక యుగము. అందుకే యుగయుగములు అన్నారు. దేవుని గూర్చి చెప్పబడినప్పుడు ఆయన ఆది అంతము లేని వాడు కాబట్టి శాశ్వతము (ఆది అంతము లేని వాడు) అని అర్థం చేసుకోవాలి (ఆది. 21:33, యోహాను 1:1–4, రోమా 16:26 1తిమోతి 6:15–16, హెబ్రీ. 1:10,12,7:3, 1యోహాను 1:1–2, 15:17). దేవుని ద్వారా నిత్యజీవము పొందిన మనం ఆయనతో నిత్యమైన సంబంధం కలవారమై నిత్యరక్షణలో కొనసాగుతాము (యోహాను 3:14–16, 5:24. రోమా 6:23).

క్రీస్తు కాలమందు ఉన్న యూదులు "నిత్యజీవము"ను మారుమనస్సు పొంది నూతన జన్మ ద్వారా పొందగలము అనే సత్యాన్ని గ్రహించ లేకపోయారు. ఉదాహరణకు నికోదెము పాత నిబందనలో మెస్సయ్యను గూర్చిన ప్రవచనములను బట్టి మెస్సయ్య ద్వారానే నిత్యజీవము అనే రాజ్యము కొరకు ఎదురు చూస్తున్న వాడు. నూతన జన్మ గురించి ఏ మాత్రము అవగాహన లేని వాడుగా కనబడుచున్నాడు. అందుకని ఒకడు తల్లి గర్భములో తిరిగి ప్రవేశింపగలడా? అని ప్రశ్నించాడు (యోహాను 3:3–10).

క్రొత్త జన్మను గురించిన అవగాహన ధనవంతుడు, యౌవనస్థుడైన అధికారికి కూడా లేనే లేదు. 'నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెను' అని అడిగాడు (మత్త. 19:16–21; మార్కు 10:17–22; లూకా 18:18–20). యూదులందరు కూడా ఎదురు చూస్తున్నది మెస్సియ వచ్చి తన రాజ్యమును స్థాపించునని ఆ రాజ్యంలో ప్రవేశించడానికి తగిన క్రియలు కావాలి. కనుక తాను ఆ రాజ్యములో ప్రవేశించుటకు ఏ 'క్రియలు' చేయవలెనని అడిగాడు. అక్కడ అతని ఉద్దేశము నిత్యజీవములో ప్రవేశించడానికి కాదు. ముందు చెప్పబడినట్లుగా నిత్యజీవమునకు క్రియలు అవసరము లేదు (ఎఫెసి. 2:8,9) అది ఉచితము. ఇతని ఉద్దేశము మెస్సియ రాజ్యములో ప్రవేశించుట అనగా యేసుక్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనలో ఇంకా విపులంగా చెప్పాలంటే, 'రాబోవు యుగము'లో ఈ యుగమునే వారు 'నిత్యజీవము' అనుకునేవారు. కనుక ఆ అధికారి అడిగిన ప్రశ్నకు సరైన అనువాదమేమంటే 'రాబోవు యుగమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెను' ఇదే విధమైన ప్రశ్న లూకా 10:25–28లో ధర్మశాస్త్రోపదేశకుడు అడిగాడు.

1. యేసుక్రీస్తు అతనికి చెప్పిన సమాధానం, 'నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును' అని చెప్పాడు. అంటే ధనము కూర్చబడుతుంది అని అర్థము. కాబట్టి ఇక్కడ స్పష్టంగా పలాన క్రియ చేస్తే దానికి తగిన ఫలము లభిస్తుంది అని ప్రభువు చెప్తున్నాడు. క్రియ, ఫలము వెయ్యేండ్ల పరిపాలనలోనే వుంటుంది. నిత్యజీవమైతే ఉచితము.

ఇక్కడ మరలా మనమొక సంగతి గుర్తు చేసుకోవాలి. నిత్యజీవమనేది నూతన జన్మతో వచ్చేది అంటే హక్కుగా వచ్చేది. జన్మతో కుటుంబములోని స్థానము హక్కుగా వస్తుంది. కానీ జన్మించిన తర్వాత ఆ హక్కును సంపాదించుకోవడానికి ఏ క్రియ చేయనవసరం లేదు. తండ్రికి విధేయులై తండ్రిని మహిమపరచే ఏ క్రియకైనను తండ్రి తన బిడ్డలకు ప్రతిఫలముగా దయచేయును. అలాగే తిరిగి జన్మించిన వారు ప్రపంచ పునర్జన్మమునందు ఫలము పొందుతారు (మత్త. 19:28–29, లూకా 18:29,30).

# మహా యజ్ఞమ్



యేసు తన పరిత్యాగ సమయాన్ని ముందుగా తెల్పుట. మానవ పుత్రుడు మహిమ స్థితి పొందే ఘడియ వచ్చిందని, యేసు తెలిపాడు (యోహాను 12:23). మార్కు 10:33 –34లో "ఆయనకు ఏమి సంభవించబోతున్నదో, యేసు మళ్ళీ తన శిష్యులకు వినిపించాడు. మత్తయి 26:2లో మానవ పుత్రుణ్ణి సిలువ వేయడానికి పస్కా పండుగ సమయంలో వారు అప్పగించడం జరుగుతుంది" అని తెల్పాడు యేసు. యోహాను 13:1 ప్రకారం ఈ లోకాన్ని విడిచి తండ్రి దగ్గరకు వెళ్ళిపోవలసిన ఘడియ వచ్చిందని, యేసుకు ముందే తెలుసు. యోహాను 13:19 ప్రకారం "నేనే ఉన్నవాడను" అని మీరు నమ్మాలని మీకు ముందుగా తెల్పుచున్నాను అని యేసు శిష్యులతో పలికాడు. 'ఆయనను నేనే, నేనే ఉన్న వాడను' అనే పద ప్రయోగం ప్రాముఖ్యమైనది. యేసే ఆ 'పురుషుడు' అని వారు గ్రహిస్తారని, ఆయన ఇలా మాట్లాడాడు. ఆయనను గురించి పవిత్ర గ్రంధాలు ముందుగానే ప్రకటించాయి. ఆయన, మనుష్యులచే తృణీక రింపబడి, దుఃఖ భాజనుడైన పురుష, అని ఋజువైంది. అంతట యేసు ఇలా ప్రార్థించాడు, "తండ్రీ, నా ఘడియ వచ్చింది. నీ కుమారుడు నీకు మహిమ చేకూర్చేలా నీ కుమారునికి మహిమనివ్వాలి. మనుషులందరి మీద నీ కుమారునికి అధికారము ప్రసాదించావు. నీవు అయన కనుగ్రహించిన వారందరికి అయన శాశ్వత జీవం ఇచ్చేలా ఆ ప్రకారమే చేశావు. "ఏకైక సత్య దేవుడవైన నిన్నూ, నీవు పంపిన యేసుక్రీస్తునైన నన్నూ వారు తెలుసుకోవడమే శాశ్వత జీవం" అని ఉంది. కుమారుడైన దేవుడు భూలోకం నుండి మనిషిగా, పరలోకంలోని తండ్రియైన దేవునికి ప్రార్ధన చేయడం ఇక్కడ చేస్తున్నాం. బైబిల్ అంతటిలోకి ఈ ప్రార్ధన అత్యంత గంభీరమైన గొప్ప అధ్యాయాల్లో ఒకటి. దేవుడూ, మనుష్యుడూ అయి ఉన్న వ్యక్తిగాను, దేవునికీ, మనుష్యులకు ఏకైక మధ్యవర్తిగాను, తన ప్రజల ప్రముఖ యాజిగాను యేసు ఈ ప్రార్ధన చేశాడు. ఈప్రార్ధనలో ఆయన,ఇంతకు ముందే మేము, కఠోపనిషద్‌లో నుండి పేర్కొన్న శ్లోకాన్ని గుర్తించుకోగలరు. "ఆయనను (పురుష, ఆవ్యక్తి) తెలుసు కొను వారెవరైనా విముక్తి పొంది చిరంజీవులౌతారు".

**ఆయన తనను తానే అర్పించుకున్నాడు**

యేసు తనకు సంభవం కానున్న సంగతి తెలిసికొని ఆయనను బంధించుటకు వచ్చిన వారి యెదుటకు ఆయనే వచ్చి, మీకు కావలసిన నజరేయుడైన యేసును నేనే అని జవాబిచ్చాడు. తనను తానే బలి అర్పణగా సమర్పించు కున్నాడు. 'ఆయనను నేనే' అని సమర్పించుకున్నాడంటే బల్యర్పణ అయిన దేవుని గొఱ్ఱెపిల్లగా యేసు తనను తానే గుర్తించుకొంటున్నాడని అర్ధం. యావత్ప్రపంచానికి ఆయనే వాస్తవమైన, పరిపూర్ణమైన బల్యర్పణ 'పురుష ప్రజాపతి', దేవుని నిర్ణయానుసారంగా మానవజాతి రక్షణార్ధం అవతరిం చాడని తెలుపుతున్నాడు. శాస్త్రులును, పరిసయ్యులును మోషే పీఠముపై కూర్చుండువారని యేసు తెలిపాడు. పురుష ప్రజాపతి ప్రభువైన యేసుక్రీస్తు దేవుని ప్రణాళికానుయుతం మానవుల విమోచన బల్యర్పణగా పంపబడుచున్నాడనే ప్రవచనంలో ఒక పక్షాన్ని దేవుడు మోషేకు దయచేశాడు. ఈ సందర్భాన్ని యోహాను 'మన జనమంతయు నశింప కుందునట్లు ఒక మనుష్యుడు (పురుష) ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉపయుక్తమని మీరు ఆలోచించుకొనుట లేదు. ఇంకా ఆ సంవత్సరం ప్రధాన యాజకుడుగా వున్న కయప, 'యేసు ఆ జనము కొరకు మాత్రమే కాక చెదరి పోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును చావనైయున్నాడని' ప్రవచించాడు. యాజకులు మాత్రమే యజ్ఞాన్ని అనుష్టించవలసి యుండేవారు. అప్పుడు యేసు సంపూర్ణ సమమతితో తనను తానే యాజకులకు అప్పగించు కున్నాడు. 'సమయం ఆసన్నమైనది' అని యేసు పలికినట్లే మిక్కిలి ప్రియముగా, ఆయన సిలువను స్వీకరించాడు. భారభరితమైన సిలువ మ్రానును మోసుకుంటూ గొల్గొతా కొండకు పయనం సాగించాడు. అచ్చట ఆయన శూలా రోపణ చేయబడినాడు. ఈ విధంగా, ఆయన బల్యర్పణ వలన దేవుని ప్రేమ, దాని అత్యున్నత స్థాయిని చేరుకుంది.

సిలువలో యేసు 'సమాప్తమైనది' అని అర్ధసహితంగా పలికాడు. క్రీస్తుకు పూర్వం అనాదిగా ఆచరింపబడుతున్న జంతు యజ్ఞాలన్నీ సమిష్టిగా తొలగింపబడినవి. గనుక 'సమాప్తమైనది' అనే యేసు మాట యొక్క సరైన అర్ధం. యేసు తన ఆత్మను తండ్రికి అప్పగించిన సమయంలో దేవాలయంలోని తెర పైనుండి క్రిందికి రెండుగా చీలింది. దేవుని హస్తం ఆకాశం నుండి వచ్చినందున తెర, పైభాగం నుండి క్రిందికి రెండు భాగాలుగా చిరిగింది. ఈ దైవ చర్య వలన రెండు విషయాలు ప్రకటితమయ్యాయి.

**1. దేవాలయ యజ్ఞాలకు సమాప్తి నియమించాడు దేవుడు.**

**2. ఆ తెర ద్వారా దేవుని సమీపించగల ఒక క్రొత్త జీవంగల త్రోవను దేవుడు తెరచి వుంచాడు :** యేసు మరణం వలన, మనిషికి దేవునకి మధ్య వున్న అడ్డు తెరను శాశ్వతంగా తొలగించాడు. అందువలన సంపూర్ణమైన విశ్వాసంతో ఉత్తమమైన హృదయంతో మనం దేవుని సముఖానికి చేరగలం. 'నూతనమైనది, జీవముగలది అయిన ఆయన శరీరము అను తెర ద్వారా ఏర్పరచబడిన మార్గమున విశ్వాస విషయంలో సంపూర్ణ నిశ్చయత కలిగి యధార్ధమైన హృదయంతో మనం దేవుని సన్నిధానమునకు చేరెదము (హెబ్రీ. 10:20,21). దేవుడు తన కుమారుని మనకై యజ్ఞముగా అర్పించి రక్షణ మార్గాన్ని వెల్లడించాడు. నిజమైన, సనాతన ఋషులు యజ్ఞాలు ఆచరించినప్పుడెల్లా, యేసు సిలువ కోసం ఎదురు చూచి, ఆ సిలవ యజ్ఞాన్ని వారి రక్షణగా పరిగణించారు. బైబిలు గ్రంథంలో కొరింథీ. 1:18 ప్రకారం 'సిలువను గూర్చిన వార్త నశించు వారికి వెఱ్ఱితనముగా వుంటుంది'.

## అసతోమా సద్గమయ

'అసత్యమైన దానినుండి సత్యమునకు నడిపించు' అని అసలైన సత్యాన్వేషణలో తపోధనులు, యధార్ధంగా విధేయతతో వారి బలహీనతను ఒప్పుకుంటూ తపస్సు చేశారు వారి ప్రార్ధనకు జవాబుగా దేవుడు ఆ ప్రజాపతి యొక్క పరిపూర్ణ పరిత్యాగ యజ్ఞాన్ని కొనసాగింలిచదు. ఈ పరిత్యాగ యాగం యొక్క ప్రాముఖ్యమైన ఫలితం - సత్క్రియాచరణం. ఏటేటా యాజకులు ఎడతెగక అర్పించే ఒకే విధమైన బలులు, ఆశ్రితులకు ఎన్నడూ సంపూర్ణ సిద్ధి కలుగజేయనేరవు.

ఐరతేయ బ్రాహ్మణంలో శ్రుతి చూద్దాం 'యాజ మానః పశుః యజమాన మేవ స్వర్గలోకం గమయతీ' - అంటే యజ్ఞము చేయువాడే యజ్ఞపశువు అతడే స్వర్గలోకమగునని అర్ధము.

శతపద బ్రాహ్మణములో 'ప్రజాపతిర్యజ్ఞం' అని వుంది. అంటే ప్రజపతియే యజ్ఞమనియు 'తస్య ప్రజాపతేరర్ధమేవ మర్త్య మాసీరరమమృతం', అంటే ఆ ప్రజాపతి సగము మర్త్యుడు, అమర్త్యుడుగా వుండి, మర్త్య శరీరమును బలిగనిడి అమర్త్య శరీరముచే మృత్యువు నోడినిచునని అర్ధము.

సామవేద తాండియ మహాబ్రాహ్మణములో, శ్రు॥ 'ప్రజాపతిర్దే వేభ్య ఆత్మనాం యజ్ఞం కృత్యా ప్రాయశ్చిత్ః' అంటే - ప్రజాపతి ఆత్మల రక్షణార్ధం తనను తానే యజ్ఞముగా అర్పించుకొని, ప్రాయశ్చిత్తం చేసెనని భావము.

బృహదారణ్యకోపనిషత్తులో, 'సోకామయతే, మేద్యం మ ఇందస్సాత్ ఆత్మస్య నే నస్సామ్' అని వుంది. అంటే 'ఆ ప్రజావతి యజ్ఞములకు తగిన రూపములను ధరించుకొనవలెనని కోరుకొనెను' అని భావము.

ఋగ్వేదంలో, శ్రు॥ 'విశ్వకర్మా సర్వాణిభూ తనిజు హవాంచ కారః, స ఆత్మామంత తో జుహవాంచకార' - అంటే సృష్టికర్త సకల సృష్ట్యాలను బలిగా యిచ్చి తుదకు తానే బలిగా అర్పించుకొనెనని వ్రాయబడి వుంది. జగద్రక్షకుడగు ప్రజాపతి చేసిన మహాయజ్ఞానికి, ఈ అజామేధం సాదృశ్యంగా వుంది.

అజామేధ విధులు :

1. యజ్ఞపశువుగా మచ్చలేని మేక కావాలి.
2. దాని తలకు బలుసు కంప చుట్టాలి.
3. దానిని యూప స్తంభానికి కట్టివేయాలి.
4. నాలుగు కాళ్ళలోను మేకులు కొట్టాలి.
5. మేకకు కప్పిన కచ్చడములు నలుగురు ఋత్వికులు పంచుకోవాలి.
6. మేక ఎముకలలో ఒకటియూ విరుగకూడదు.
7. మేకకు సోమరసం (చేదు) త్రాగించాలి.
8. దానిని వధించిన పిదప, ప్రాణ ప్రతిష్ట చేయాలి.
9. దాని మాంసమును భుజించాలి అని వివరింపబడింది.

సీరియల్



# అత్యంత ప్రియమైన అమ్మ

## (దేవుని బలిష్ఠమైన చేతిలో దీనపాత్ర కీ.శే. శ్రీమతి వై.యస్. జయమ్మ)

శ్రీమతి జయమ్మ ఆమె భర్తను ప్రేమించింది. ఆయన కుటుంబ సభ్యులందరిపట్ల (భర్త తల్లిదండ్రులు,అక్కచెల్లెల్లు, బావబామరుదులు,అన్నదమ్ములు. వదినా మరదళ్లు, వారి పిల్లలందరినీ) గౌరవ ప్రేమలతో నడుచుకునేది. అన్ని విషయాల్లో ఆమె భర్తకు లోబడేది. ఆయన రక్షణ పొందాలని ఆశించేది. ఆయన పట్ల ఆమెకు ఎంతో గౌరవం వుంది. మా అన్న కూడా దానికి మారుగా ఆమె దైవ భక్తి ప్రవర్తనను చూసి ఆమెను ఎంతో గౌరవించేవారు. ఆమె ఆదర్శవంత మైన భార్య. "నా భార్య చేసే ఎడతెగని ప్రార్థనల కారణంగా నేను క్షేమంగా, నిశ్చింతగా ఉండగలుగు తున్నాను". అని మా అన్న అంటుండే వాడు. ఆమె పేదలకు తన చేతులు చాచి సహాయం చేసేది. బలమును, ఘనత యును ఆమెకు వస్త్రములు. ఆమె చాలా కష్టపడి పనిచేసేది. ఎంతో జ్ఞాన ముతో, సామర్థ్యంతో యింటి వ్యవహారాలు చక్కబెట్టుకునేది. ఆమె ఎన్నడూ పని చేయకుండా ఆహారం తినలేదు. "దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయ మునకు గోచరము కాలేదు" 1కొరింథీ. 2:9.

శ్రీమతి జయమ్మ దేవుని కొరకు ఆకలి దప్పులు కలిగిన స్త్రీ. ఆ కారణం చేతనే దేవుడు ఆమెను హెచ్చించాడు. ఇంట్లో ప్రతి ఒక్కరు సలహా కొరకు ఆమె దగ్గరకు వచ్చేవారు. శ్రమను భరించుటకు ఆమెకు గల ధైర్యానికి, సామర్థ్యానికి వున్న రహస్యం ఏమంటే ఆమె ప్రార్థన జీవితం.ప్రపంచంలోని కలల్లో సాధించలేని అనేక కార్యాలు ప్రార్థన ద్వార సాధించ గలము. ఆమె కుటుంబం ఆమె చేసిన ప్రార్థన వలన దేవునిచే మార్చబడింది. తన రెండవ కుమారుడు డా.వై.ఎస్. రాజ శేఖర రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలని ఆమె ప్రార్థన చేసింది. ఆ విధంగా ఆయన ధనవంతుడు కావాలని, ప్రఖ్యాతి గాంచాలని కాదు గాని అతని ద్వారా పేదలు, అవసరతలో వున్నవారు సహాయం పొందాలని అమె కోరింది. దేవునికి సమస్తం సాధ్యం.అని ఆమెకు తెలుసు గనుక దేవుని సహాయం కొరకు ఓపికతో కనిపెట్టింది. తగిన సమయం అమె ప్రార్థనలకు మరియు విజ్ఞాపనలకు జవాబు వచ్చింది. **"**యెహోవా నీ యింటికి వచ్చిన ఆ స్త్రీని ఇశ్రాయేలీయుల వంశమును వర్ధిల్లజేసిన రాహేలును పోలినదానిగాను లేయాను పోలినదానిగాను చేయును గాక" రూతు 4:11.

**"యోగ్యురాలు తన పెనిమిటి కిరీటము"** సామెతలు 12:4. శ్రీమతి జయమ్మ దయాహృదయం కలది. పేదలు మరియు అభాగ్యుల పట్ల కనికరం కలిగి వుండేది. ఆమెది సున్నిత మనస్తత్వం, ఇతరులను గౌరవించే స్వభావం. ఈ లక్షణాలుగల ఆమె అంతరంగ సౌందర్యం ధరించి దేవుని దృష్టిలో ఎంతో విలువైన వ్యక్తిగా మారింది. దేవునికి ఆమె విధేయత చూపిన కారణంగా, ఆమె కుటుంబ సభ్యులు దేవునితో సరైన సంబంధంలోకి వచ్చుటకు ఆయన ఆమెను వాడుకున్నాడు (దాదాపు ఆమె కోడళ్ళందరు వివాహానికి ముందు క్రైస్తవులు కారు). ఆమె కుటుంబ సభ్యుల్లో దాదాపు ప్రతి ఒక్కరు రక్షణలోకి నడిపించబడినారు. ఆమె మంచి గృహనిర్వాహకురాలు.

నయోమి మాదిరి జీవితం, ఆమె దైవ భక్తి, విశ్వాసం గమనించుట వలన రూతు కూడా స్థిరమైన విశ్వాసిగా మారింది. అందువలన నయోమిని ప్రేమించుటలో రూతు నమ్మకంగా ఉంది. ఈ విషయం జయక్క గృహంలో కూడ సంభవించింది. జయక్క కోడళ్ళందరూ కూడా రూతువలె తమ అత్తను అనుసరించారు.

శ్రీమతి జయమ్మ దేవుడైన ప్రభువును ప్రేమించింది, ఆయన మార్గంలో నడిచింది, ఆయనను వెంబడించింది. ఆమె మంచి గుణలక్షణాలు కలిగిన భార్య. ఆమె జీవిత మంతా దేవుని భయంతో కేంద్రీకృతమై ఉండేది. ఆమె ప్రతి రోజు తెల్లవారు జామున 4-00 లేక 4-30 గంటలకు లేచి తన కుటుంబసభ్యుల అవసరతలు తీర్చేది. ఆమె ఇంట్లో పనివారిని, అదే విధంగా పొలంలో వున్న కూలీలను ప్రేమిం చింది. వారి అవసరతలను ఆమె ఎల్లప్పుడు గమనించి, నెరవేరుస్తూ ఉండేది.

రైతు, కాంట్రాక్టర్లు, బస్సు యజమాని, గనుల యజమాని భార్యగా, పంచాయితీ అధ్యక్షురాలిగా ఆమె దేవుని పట్ల తన వైఖరి ఏ మాత్రం మార్చుకోలేదు. ఆమె పులి వెందుల పంచాయితీ అధ్యక్షురాలిగా ఐదు సంవత్సరాలు ప్రజాసేవ చేసి ప్రభుత్వ ఉత్తమసేవ అవార్డు అందుకుంది.

ఆ హోదాను బట్టి ఆమె ఏ మాత్రం గర్వపడలేదు. శాసనసభ సభ్యుని, లోక్‌సభ సభ్యుని తల్లిగా, మంత్రి, ప్రతి పక్ష నాయుకుని తల్లిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తల్లిగా ఆమె ఎంత మాత్రం గర్వ పడలేదు. ఆమె అన్ని సమయల్లో దీనురాలు గానే వుంది. ఆమె దేవునికి దశమభాగం చెల్లించుటలో చాలా ఖచ్చితంగా వుండేది. దేవుడు ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు అనుగ్రహించిన ఆశీర్వాదాలన్నిటి నిమిత్తం ఆయన పట్ల కృతజ్ఞత కలిగి వుండేది. ఆమె భర్త, ఆమె పిల్లలు లేక ఇతరులు బయటకు (ఇంటి నుండి బయటకు) వెళ్ళేటప్పుడు వారిని ప్రార్థనతో మరియు ఆశీర్వాదంతో పంపేది. భవనంలో లేక గుడెసెలో జరిగే ప్రతి ప్రార్థన కూడికకు ఆమె హాజరవుతూ వుండేది. ఏ ఆహ్వానానికైనా ఆమె రాను అని ఎప్పుడు చెప్పలేదు. దేవుని సేవకుల అవసరతలు గౌరవించి వాటిని తీర్చేది.

దేవునియందు భయభక్తులుగల స్త్రీ కొనియాడబడును. శ్రీమతి జయమ్మ స్త్రీలందర్నీ అదిగమించింది. ఆమె భక్తి జీవితవిదానం బట్టి మనం ఆమెను గౌరవించాలి. ఆమె ఆలయానికి క్రమంగా వెళ్ళేది. స్త్రీల సహవాస కార్యక్రమాల్లో పాల్గొనేది. ఆమె ఆంధ్రక్రైస్తవ కీర్తనలు చాలా బాగా పాడేది. బైబిలు గ్రంథం గురించిన మంచి జ్ఞానం ఆమెకు వుంది. నేను ఎప్పుడైనా నా సందేహాలను ఆమెకు తెలియజేసి నప్పుడు ఎంతో సహనంతో జవాబిచ్చేది. ఆమె గృహంలో నేను వున్నప్పుడు నా యింట్లో వున్నట్లు భావించేదానను.ప్రతి విషయంలో ఆమె నాకు ప్రాముఖ్యత నిచ్చింది. జయక్క ప్రశాంతంగా దేవుని సన్నిధికి చేరినందుకు ఆయనకు వందానాలు చెల్లిస్తున్నాను. రక్షకుని యందు ఆమెకు వున్న విశ్వాసం మరియు నమ్మకమును బట్టి ఆయనకు వందనాలు చెల్లిస్తున్నాను.

**శ్రీమతి సరస్వతిరెడ్డి**

(శ్రీమతి జయమ్మకు స్నేహితురాలు)

**"నా** అడుగుల లెక్క ఆయనకు తెలియజేసెదను, రాజు వలె నేనాయొద్దకు వెళ్ళెదను**"** యోబు 31:37. శ్రీమతి జయమ్మ ఈ వచనం ప్రకారం జీవించింది. ప్రస్తుతం ఆమె తన నిత్యలోకంలో సంతోషంగా వుంది. శ్రీమతి జయమ్మ లోని ఉన్నతమైన ప్రవర్తన గొప్పతనం వర్ణించుటకు మాటలు చాలవు. ఆమె క్రీస్తుతో సన్నిహిత సహవాసం కలిగి వుంది, దేవుని వాక్యప్రకారం జీవించింది. దేవుని వాక్యమందు ఆమెకు గొప్ప విశ్వాసం వలన ప్రతి పరిస్థితిలో ఆమె వాక్యాన్ని ప్రస్తావించేది. ఆమె వృద్ధాప్యంలో ఎంతో బలహీనంగా వున్నప్పటికీ పాఠశాలకు వెళ్ళే బాలికవలె చేతిలో పుస్తకం పట్టుకొని సమాజ బైబిలు పఠన తరగతులకు వెళ్తూ వుండేది. ఆ తరగతుల్లో వేసే ప్రతి ప్రశ్నకి సమాధానం యివ్వడానికి ప్రయత్నించేది.

1 థెస్సలొనీకయులకు 5:17లో "యెడతెగక ప్రార్థన చేయుడి" అని వ్రాయబడిన ప్రకారం కుటుంబం, బంధువులు మరియు సంఘుల అభివృద్ధి కొరకు ఆమె ప్రార్థనల ఫలితంగా ఆమె పిల్లలందరు రక్షణపొందారు, వారు ఆత్మీయంగా ఎంతో ఎదిగారు. ప్రతి విషయం నివిత్తం ఆమె ప్రార్థన మీద ఆధారపడేది.

ఆమె విశ్వాసం చాల బలమైంది. ఆమె ఎన్నడు డబ్బుకు ప్రాధాన్యత యివ్వలేదు. ఈ వచనాన్ని ఆమె విశ్వసించింది. "అయితే నేను దేవుని నాశ్రయించెదను. దేవునికే నా వ్యాజ్యెమును అప్పగించుదును." యోబు 8:5. ఆమె మంచి ఆతిధ్యము ఇచ్చుటలో ఎన్నడు అలసిపోలేదు. " పరదేశిని వీధిలో వుండనియ్యక నా యింటి వీధి తలుపులు తెరచితిని గదా" యోబు 31:32 అను బైబిలు వచన ప్రకారం ఆతిధ్యం యిచ్చుటకు ఆమె ఎల్లప్పుడు తలుపులు తెరచి వుంచేది. బంధువులు, స్నేహితులు, రోగులు, పేదలు, బోధకులు మరియు శ్రేయోబిలాషులు మొదలైన వారందరికి ఒకే రకమైన ఆహ్వానం ఉండేది. ఆమె వారికి ఆహారం పెట్టేది. అవసరతలో వున్నవారికి సహాయం చేసేది. ఆమె రోగులను అసుపత్రికి పంపించి, వారికి ఉచితంగా వైద్యం చేయించేది. అంతటి దీనత్వం నేను ఎవ్వరిలోను చూడలేదు.

"ఇందు విషయమై అతడు వెదజల్లి దరిద్రులకిచ్చెను అతని నీతి నిరంతరం నిలుచును అని వ్రాయబడియున్నది" 2కొరిందీ.9:9. శ్రీమతి జయమ్మ ఎల్లప్పుడు ఇతరులకు సహాయం చేసింది గాని వారి నుండి తిరిగి ఏమి ఆశించలేదు.

ఆమె పనివారిని ఎంతో బాగా చూసుకునేది. కొలొస్స. 4:1లో వ్రాయబడిన దేవుని వాక్యాన్ని అనుసరించింది. "యజమానులారా, పరలోకములో మీకును యజమానుడు న్నాడని యెరిగి, న్యాయమైనదియు ధర్మానుసారమైనదియు మీ దాసుల యెడల చేయుడి." ప్రతి విషయంలో శ్రీమతి జయమ్మ దేవుని దృష్టికి నిందారహితంగా జీవించింది. చివరిగా తన అశాశ్వత ఇహలోక జీవితం ముగించి తన పరలోకపు తండ్రిని చేరుకుంది.

(సశేషం)

# మదర్ తెరీసా

మదర్ తెరీసా చూపుతున్న ప్రేమని ఆ పురోహితుడు చవిచూశాడు. కొంతకాలానికే మనశ్శాంతితో చనిపోయాడు. మదర్ తెరీసా ఆ దేహాన్ని పంపించారు. ఆ దేవాలయ పురోహితులు తమ తోటి మనిషి పట్ల నిర్మల్ హృదయ్ చూపించిన శ్రద్ధ ఏమిటో గుర్తించారు. వాళ్ళు ఆ పని చేయలేకపోయారు. చేయడానికి ఇష్టపడనూ లేదు. కలకత్తాలో, సమీప ప్రాంతాల్లో అనేక రకాల మత, సాంఘిక సంస్థలు వున్నాయి. పేదలకి, రోగులకి చేయూత నిస్తుంటాయి. కానీ, ఏ ఒక్కటీ అవసానదశలో వున్న వాళ్ళనీ, యిళ్లు లేని వాళ్ళను, హాస్పటల్స్ చేర్చుకోని వారిని చేరదీయవు. మదర్ తెరీసా, ఆమె సిస్టర్లు కరుణతో, జాలితో ఈ శిధిల శరీరాలను దిక్కూ మొక్కూలేని జీవాల్ని స్పృశించాలి అనే ముఖ్య విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. నిర్మల్ హృదయ్‌లో స్ట్రెచర్ మీద వున్న ప్రతి జీవి జబ్బుపడి, అనాథ అయి చనిపోతూ వున్న క్రీస్తే అనే గాఢవిశ్వాసంతో వున్నందువలన ఆ పని మనస్ఫూర్తిగా చేయగలుగుతున్నారు. మత మార్పిడి చేయడం, మృతదేహాల్ని క్రైస్తవ ఖననాలకి పంపడం కాదు. అలా కావాలని ప్రత్యేకంగా అర్థిస్తే తప్ప అలా జరుగదు. వాళ్ళ అభీష్టానికి వ్యతిరేకంగా చెయ్యటం మదర్ తెరీసా దృష్టిలో మహాపాపం.

మదర్ తెరీసా, ఆమె సిస్టర్లు కలకత్తాలో ఒక గుడి బయట అడుక్కునే భిక్షకులు, స్థానికంగా రిక్షాలు లాక్కునే వాళ్ళు, వీళ్ళకు క్షయ ప్రబలంగా వుంటుంది. నిర్మల్ హృదయ్‌లో చేరాక వాళ్ళకు వైద్యసహాయంతో పాటు ప్రేమ పంచబడుతుంది. అదీ ముక్కూమొఖం ఎరుగని వాళ్ళ దగ్గర నుండి. అంతిమ సంస్కారం మృతుని కోరిక మీదే జరగాలని మదర్ జాగ్రత్త తీసుకునేవారు. రోగుల్ని అపస్మారక స్థితిలో అక్కడికి తీసుకువస్తే ఏ మతమో చెప్పలేదు గనుక వాళ్ళ దేహాలపై గుర్తులనుబట్టి సుంతీ వుంటే ముస్లీం అనీ, పచ్చబొట్టు వుంటే హిందువులని, ఏ గుర్తులు లేకుంటే హిందూ సంప్రదాయం ప్రకారం కర్మకాండలు జరిపించేవారు. ముఖ్యంగా సిస్టర్లు నగరంలో వున్న ఇతర పేదల్లాగానే పేదలు. సిస్టర్లకి మరింత మెరుగైన భోజనం, శుభ్రమైన బట్టలు వుండవచ్చుగాని స్వయంగా వరించుకున్న పేదరికం వల్ల, గుమ్మంలో నుంచి వాళ్ళతో ఒకటైపోతారు. మరణించే వారికి ఆదరణ కలిగించి, వాళ్ళు దేవుణ్ణి చూడబోతున్నారని చెప్పేవారు. ప్రతి మనిషి పుట్టుకా దేవునిలో నుంచే, ప్రతి మానవునిలోను దేవుడుంటాడు. మదర్ తెరీసాకు జీసస్ దేవుడు, ఒక హిందువుకు శివుడు, ముస్లీంకు అల్లా. మరణిస్తూ వున్న ఆ మనిషి చేతిని పట్టుకుని తను చేసిన పాపాల్ని క్షమించాలని తమ దేవుని వేడు కొనమని చెబుతారు. చనిపోవడానికి ఇక్కడకంటే మంచి చోటు లేదు అని చాలామంది మదర్ తెరీసాతో అన్నారంటే ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఒకరోజు రోడ్డు ప్రక్క కాలువలో పడివున్న ఒకతన్ని మదర్ తెరీసా కాపాడి నిర్మల్ హృదయ్‌కి తీసుకొచ్చారు. అతని ఒళ్ళంతా పుళ్ళతో వుంది. అతన్ని శుభ్రంచేసి, స్నానం చేయించి, పుళ్ళ మందులు వేశారు. అంతసేపూ అతను ఏమీ మాట్లాడలేదు, ముఖంలో భయమూ కనిపించలేదు. అతను మదర్ తెరీసా వైపు చూసి ఓ చిరునవ్వు నవ్వి, నేను బతుకంతా వీధుల్లో పశువులాగానే బతికాను. యిప్పుడు దేవతలా చనిపోతున్నాను అన్నాడు. తీసుకొచ్చిన మూడు గంటల్లోనే అతను చనిపోయాడు. ఆ సంఘటన మదర్ తెరీసాకు ఎంతో తృప్తినిచ్చింది.

ఒకసారి మదర్ తెరీసా ఒక ఆడమనిషిని చెత్తకుండీలో చూశారు. జ్వరంతో మూలుగుతుంది. మదర్ తెరీసా ఆమెను కాళీఘాట్ దగ్గర నిర్మల్ హృదయ్‌కి చేర్చి, నీళ్ళతో శుభ్రంచేసి, మందులు వేశారు. ఎందుకలా చెత్తకుండీలో పడివున్నావని మదర్ ఆమెను అడిగారు. కన్న కొడుకే ఆమెను అక్కడ పడేసి వెళ్ళిపోయాడని, తను తన గుండెను పిండేసే విషయం ఆమె జ్వరమూ కాదు, చనిపోతూ వుండటము కాదు. తన కన్న కొడుకే దిక్కులేకుండా చెత్తకుండీలో పారేశాడనే బాధ ఎక్కువని చెప్పింది. మదర్ తెరీసా ఆమె కొడుకును క్షమించమని అడిగారు. చాలాసార్లు బతిమాలగా ఆమె తన కొడుకును క్షమించింది. మదర్ తెరీసా చేతుల్లో ప్రశాంతంగా తనువు చాలించింది. ఆమె ఆఖరుగా మదర్ తెరీసాతో

కృతజ్ఞురాల్ని అని చిరునవ్వు నవ్వింది. అంత చక్కని చిరు నవ్వు కానుకగా ఎన్నడూ అందుకోలేదని మదర్ తెరీసా తృప్తిపడింది. ఇలా ఎందరో చనిపోతూ ప్రశాంతంగా దేవుని సన్నిధికి చేరుతున్నారు. కొందరు బాగుపడి వెళ్ళిపోతున్నారు.

పేదవాళ్ళ ఔదార్యం గురించి మదర్ తెరీసా నిర్మల్ హృదయ్‌లో తెలుసుకున్నారు. పడకలన్నీ నిండుగా వుండి, క్రొత్తగా తీసుకొచ్చిన వారికి కాస్త కోలుకున్న వాళ్ళు వారి పడకను ఇచ్చి వారి ఔదార్యాన్ని చూపించేవారు. ఎంత బాధలో కూడా ఎవరినీ నిందించకుండా, వారికి దొరికిన భాగ్యానికి మదర్‌కు కృతజ్ఞతలు చెల్లించేవారు. ఆ విధంగా ప్రభువు మహిమపరచబడినట్లు మనము చూడగలము. మదర్ తెరీసా దయగల హస్తం వారిని తాకితే మరణ తలుపు దగ్గర వున్న వారికి ఉపశమనం కలిగేది. దేవుడు మీ బాధను చూస్తున్నాడు. మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు భయపడవద్దు అని వారికి ఆదరణ మాటలు చెప్పేవారు. భగవంతుని కలుసుకునే ముందు వారికి సమాధానము కలుగజేయబడి, వాళ్ళంతా నిత్యజీవములోకి వెళతారని అక్కడ పరిచర్య చూడటానికి వచ్చే వాళ్ళు అనుకునేవారు.

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపో కూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారం చేయు టకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు (యెహోషువ 1:8). మదర్ తెరీసా పై వాక్యాన్ని తన హృదయమందు భద్రపరచుకొని ఆ ప్రకారము తన వద్ద చేరిన సిస్టర్స్‌కు బైబిలు వాక్యము బోధించేవారు. నాలుగు సువార్తలలోని యేసుప్రభువు జీవితము, ఆయన బోధలు వారికి వివరించేవారు. ఆధ్యాత్మిక శిక్షణ కొరకు ఫాదర్ హెన్రీ, ఫాదర్ వాన్‌ఎగ్జిమ్ ఎంతో సహాయపడేవారు. మార్చి 1953లో మదర్ తెరీసాతో మొట్టమొదటిగా చేరిన నలుగురు సిస్టర్స్ మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థలో సంపూర్ణ సేవ చేస్తామని వాగ్దానాలు చేయడానికి ప్రత్యేక ప్రార్థన సమావేశం జరిగింది. ఆనాడు ఆ నలుగురు సిస్టర్స్‌తోపాటు మదర్ తెరీసా కూడా వాగ్దానాలు చేశారు. సువార్త పఠనము, వాక్యపరిచర్య, ఆరాధన జరిగిన తరువాత ఆ అయిదుగురును ప్రమాణము చేయుటకై ఫాదర్‌గారు పిలిచారు. ప్రభువా నీవు నన్ను పిలిచావు అని జవాబిచ్చి ముందు నిలిచారు. అప్పుడు ఫాదర్ నా ప్రియమైన సహోదరీ, నీవు దేవుణ్ణీ, ఆయన సంఘాన్ని ఏమి కోరుకుంటున్నావు అని అడిగాడు. నేను నా ప్రభువును, సంఘానికి, నాకు భర్తయైయున్న క్రీస్తును వెంబడించి నా జీవితకాలమంతా చనిపోయేవరకు ఈ మతసంస్థలో కష్టించి పనిచేయుటకు ప్రమాణము చేయు చున్నాను అని చెప్పారు. అంతట ఫాదర్ వారికి ఇలా బోధించారు. మీరు బాప్తిస్మంతో క్రీస్తు వారయ్యారు. మీరు ఎంచుకున్న పని అతి పరిశుద్ధమైనది. కనుక మీరు క్రీస్తుతో ఇంకా గట్టిగా బంధించబడియున్నారు. మీ శరీరము, మనసు, ఆత్మ దేవునికే అర్పితమైనాయి. మీ అయిదుగురు దేవుని సొత్తు కనుక మీరు ఏమి ఆలోచించినా, కోరినా అదంతా ప్రభువు మహిమార్థమే అని చెప్పాడు. వారి అంగీకారాన్ని అడిగి తెలుసుకున్నాడు. ప్రియ సహోదరీ, నీకు అప్పగింపబడిన నిరంతర దేవుని పనిలో క్రీస్తు ప్రభువుతో గట్టి బంధాన్ని కలిగి వుండడానికి అంగీకరి స్తున్నావా? దేవుని కృపతో, దేవుని సహాయంతో ప్రభువైన క్రీస్తును అనుసరించుటకు ఆయన చూపిన మార్గాన వెళ్ళుటకు అంగీకరిస్తున్నావా? అని అడిగారు. అంగీకరిస్తు న్నానని జవాబిచ్చారు. పరిశుద్ధాత్మ కృపతో నీకివ్వబడిన పేదల సేవ జీవితమంతా చేస్తానని అంగీకరిస్తున్నావా? అంగీకరిస్తున్నాను. ఈ మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నియమావళి ప్రకారము, సువార్తలలో ప్రభువు చెప్పిన ప్రకారము నిరంతరము నీ దేవుని సేవిస్తూ, నీ పొరుగు వారిని ప్రేమించి సహాయం చేస్తానని వాగ్దానము చేయుటకు అంగీకరిస్తు న్నావా? అంగీకరిస్తున్నాను. అప్పుడు సంఘమంతా నిలువబడి వారికి ఇవ్వబడిన దేవుని పిలుపునకు లోబడి వారు వాగ్దానము చేసిన విధముగా కొనసాగుటకు తగిన విశ్వాసము దయచేయాలని దేవుని ప్రార్థించారు. మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నియమావళిలో పొందుపరచబడిన ప్రమాణాన్ని మదర్ తెరీసా ఈ విధంగా చదివింది. సిస్టర్ మేరీ తెరీసా అనబడు నేను పేదరికం, పరిశుద్ధత, విధేయత మరియు కడుబీదలైన వారికి ఉచితమైన, మనస్ఫూర్తితో చేయవలసిన సేవ చేస్తానని ప్రమాణం చేయుచున్నాను. పరిశుద్ధాత్మ శక్తితో ఈ మన సంస్థ నియమావళికి లోబడి కడుబీదలైన వారికి హృదయ పూర్వకంగా సేవచేస్తానని వాగ్ధానం చేస్తున్నాను. ఇదే విధంగా నలుగురు సిస్టర్స్ కూడా వాగ్ధానము చేశారు.

పెద్ద కథ



# విశ్వాసంలో ఓ మెట్టు

1992 డిసెంబరు 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు భోజనానికి ఇంటికి వచ్చాడు సామ్యేలు. నాలుగున్నరకు హాస్పిటల్ నుండి కబురు వచ్చింది. అయిదు గంటలకు హాస్పిటల్‌కు వెళ్ళేటప్పటికి హాస్పిటల్ అత్యవసర చికిత్స గదినిండా, బయట కూడా జనం గుంపుకూడి వున్నారు. డాక్టరుగదిలో డాక్టర్లు నిలబడి వున్నారు. కలెక్టర్‌గారు కుర్చీలో కూర్చుని వున్నారు.

సామ్యేలును చూసి డాక్టర్లు కలెక్టరు వద్దకు దారి ఇచ్చారు. కలెక్టరు చాలా కోపంగా వున్నాడు. 'నీవేనా డ్రైవరు?' అని అడిగాడు. సామ్యేలు ఔనన్నట్లు తలూపాడు. 'ఎక్కడికి వెళ్ళావు?' అని అడిగాడు. 'మూడు గంటలకు భోజనానికి వెళ్ళాను' అని చెప్పాడు సామ్యేలు. కలెక్టరు డాక్టరు వైపు తిరిగి 'ఒక్కడే డ్రైవరా?' అని అడిగాడు కోపంగా. 'మరో డ్రైవర్ సెలవు' అని చెప్పాడు డాక్టరు. కలెక్టరు సామ్యేలు వైపు తిరిగి 'నలుగురు మనుష్యులను పంపించాను. ఇంత ఆలస్యంగా వచ్చావే?' అని అన్నాడు. ఆ మాట అబద్ధం అని సామ్యేలుకు తెలుసు. కాని వాదించటం అనవసరం అనుకొని గమ్మున వున్నాడు. ఇంతలో మరో డ్రైవర్ వచ్చి అంబులెన్స్ సిద్ధంచేసి యాక్సిడెంట్ అయి సీరియస్‌గా వున్న వ్యక్తిని తీసుకొని గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు వెళ్ళిపోయాడు.

కలెక్టరు లేచి నిలబడి 'పేషంటుగాని చనిపోతే నువ్వు ఉద్యోగంలో వుండవు' అని బయటకు వెళ్ళిపోయాడు. చిన్న మనస్సువున్న పెద్ద ఉద్యోగి అనుకున్నాడు సామ్యేలు వెళుతున్న కలెక్టరును చూసి. ముగ్గురు ముఖ్యులైన డాక్టర్లు ఆఫీసులో వున్నారు. వారి ముఖంలో నెతుటి చుక్కలేదు. 'జీవితంలో ఇంత అవమానకరమైన మాటలు ఎప్పుడూ వినలేదు, పడలేదు' అన్నాడు ఒక డాక్టరు. మరో డాక్టరు ఏదో అన్నాడు. ఇంతకీ జరిగిన సంగతి ఏంటంటే, రెవిన్యూలో పనిచేస్తున్న ఒక వ్యక్తి ఒంగోలు దగ్గర్లో లారి క్రింద పడ్డాడు. పరిస్థితి చాలా సీరియస్. హాస్పిటల్లో రక్తం లేదు. డ్రైవర్ అందుబాటులో లేదు. కలెక్టర్ దగ్గర పనిచేసే వ్యక్తి అపాయకరమైన పరిస్థితిలో వున్నాడు కాబట్టి కలెక్టరు ఆఫీసు హాస్పిటల్ ఎదురుగా వుంది కాబట్టి కలెక్టరు వచ్చాడు. డాక్టర్లపై అసభ్యకర పదజాలం ఉపయోగించాడు.

ఇంతటితో కలెక్టరు వీరి వదులుతాడని వారికి నమ్మకం లేదు. కలెక్టరును శాంతింపజెయ్యాలంటే ఏమి చెయ్యాలి అని ఆలోచించారు. అప్పటికే సమయం రాత్రి తొమ్మిది అయింది. కాల్‌బాయ్‌ని పంపించి ఆఫీసు సూపరింటెండెంట్‌ని పిలిపించారు.

డ్రైవర్ సామ్యేలు ఎమర్జెన్సీలో అందుబాటులో లేనందున అతనిని ఉద్యోగంలో నుండి సస్పెండ్ చేస్తున్నట్లుగా ఆర్డరు చేతికిచ్చారు. అయినా ఉదయాన్నే వచ్చి ఆఫీసుకు వచ్చి కనబడమన్నారు. ఉదయం పది గంటలకు ఆఫీసుకు వెళ్ళాడు సామ్యేలు. రాత్రి సస్పెన్షన్స్ ఆర్డరు ఇచ్చిన డాక్టరు సామ్యేలును చాలా సానుభూతితో చూస్తూ 'ఏం చేస్తాం ఉద్యోగంలో ఇటువంటివి ఎవరికైనా ఎదురవుతుంటాయి' అని 'మీరు కలెక్టరు వద్దకు వెళ్ళి కనబడండి' అన్నాడు డాక్టరు. 'ఎందుకు సార్' అన్నాడు సామ్యేలు. 'కలెక్టరు సస్పెన్షన్ ఆర్డరును రద్దు చేయవచ్చు' అన్నాడు డాక్టరు. సామ్యేలు ఆశ్చర్యపోయాడు. కలెక్టరు వద్ద ప్రాపుకోసం తనను సస్పెండు చేశారు. ఇందులో తన తప్పు ఏమీ లేదని హాస్పిటల్లో పనిచేసే ప్రతిఒక్కరికీ తెలుసు. మా తప్పుకుగాను ఒకరిని సస్పెండు చేశాము అని కలెక్టరుకు తెలియజేయటంకోసం తనను ఇప్పుడు కలెక్టరు వద్దకు పంపుతున్నారని సామ్యేలు గ్రహించి మౌనంగా బయటకు వచ్చాడు. సామ్యేలుతోటి గోపాలరెడ్డి డాక్టరు కూడా బయటకు వచ్చాడు. ఆయన చాలా నిజాయితీపరుడు, గౌరవనీయుడు. ఆయన సామ్యేలుతో 'కలెక్టర్ ఈ రోజే బదిలీ మీద వెళ్ళిపోతున్నాడు. త్వరగావెళ్ళు' అన్నాడు.

'నేను వెళ్ళటం లేదండీ' అన్నాడు సామ్యేలు. 'అదేంటి ఆయన నీ సస్పెన్షన్ రద్దు చేస్తాడు' అన్నాడు. 'లేదుసార్, డ్రైవర్ ఉద్యోగం ఎలా వుంటుందో చూడాలని ఉద్యోగంలో చేరాను. ఆ ఉబలాటం తీరింది. సస్పెండ్ చేస్తే తోటి వారు తన విషయంలో ఎలా స్పందిస్తారో చూశాను. సస్పెండ్ కాకపోతే ఈ అనుభవం రాదు కదా!' అని 'మరో డ్రైవర్ హాస్పిటల్లో లేదు కాబట్టి మీ అవసరాలకు నన్ను పిలిపించండి వచ్చి పనిచేస్తాను' అని ఇంటికి వచ్చేశాడు. ఆ సాయంకాలమే గుంటూరు తీసుకెళ్ళాల్సిన అర్జంటు కేసుకొరకు సామ్యేలును

పిలిపించారు. అలా ప్రతిరోజూ హాస్పిటల్లో పని చేస్తూనే వున్నాడు సామ్యేలు.

ఇరవై రోజుల తర్వాత హాస్పిటల్ సూపరింటెండెంట్ సామ్యేలును పిలిపించి, 'ఇంక ఉద్యోగంలో చేరవా?' అని అడిగాడు. 'సస్పెన్షన్‌లోనే పనిచేస్తున్నాను కదా!' అన్నాడు సామ్యేలు. 'చట్టప్రకారం బండి నువ్వు నడపకూడదు. కాని నీ మంచితనం వలన డ్యూటీ చేస్తున్నావు. ఏదైనా జరగకూడ నిది జరిగితే, బండి తాళాలు నీకెలా వచ్చినవని మమ్మల్ని అడుగుతారు కనుక ఉద్యోగంలో చేరు' అన్నాడు. 'రిజిష్టరులో సంతకం చెయ్యమంటారా?' అన్నాడు సామ్యేలు. 'నువ్వింత అమాయకుడివే, ఎలా బ్రతుకుతావు? మళ్ళీ నువ్వు ఉద్యోగంలో చేరాలంటే చాలా తతంగం వుంది. నువ్వు ముందు అప్లికేషన్ పెట్టు. దాని మీద ఎంక్వయిరీ వేస్తాము. తర్వాత డ్యూటి' అన్నాడు.

తర్వాత కొంతకాలానికి యధావిధిగా డ్యూటీలో చేరాడు సామ్యేలు. కాని లోకంలో అట్టడుగున నివసించే వారిని హెచ్చుస్థాయిలో జీవించేవారు ఎలా హింసిస్తారో, ఇంట్లో పనిమనిషిని యజమానురాలు ఎలాంటి చూపు చూస్తుందో, బీదవానిని ధనవంతుడు ఎలా భావిస్తాడో, బాధిస్తాడో, ఒకే ఇంట్లో జీవించి, ఒకే పాత్రలో భోజనం తిని చిన్ననాటి నుండి ఒకే తల్లిదండ్రులచే పెంబడినప్పటికీ పెద్దవారై కుటుంబాలు ఏర్పడిన తర్వాత తమకంటే తక్కువ స్థితిలో వున్నవారికి సహాయపడకపోగా దౌర్జన్యంగానో, కుయుక్తితోనో లేనివానికి కలిగినది స్వాహా చెయ్యటం చూశాడు.

తను సస్పెన్షన్లో ఉన్నప్పటికీ డ్యూటీలో వున్నప్పటివలె రోగులకు సేవ చేస్తూ పైవారికి ఇబ్బంది కలిగించకపోయినా తనకు సస్పెన్షన్ కాలంలో రావలసిన జీతం ఇవ్వటానికి ఏమాత్రం ఆలోచించలేదు. నిద్రలేచిన వెంటనే ఈ రోజు అన్యాయపు సొమ్ము అభాగ్యుల దగ్గర నుండి కాజేయాలను కొనేవారికి ఇతరులకు రావలసిన న్యాయబద్ధమైన జీతం ఇవ్వడానికి, ఇప్పించటానికి చిన్న మనసైనా లేదు.

1992 మార్చి నెలలో ఒక సీరియస్ కేసును తీసుకొని సాయంత్రానికి గుంటూరు చేరిన సామ్యేలు తిరుగు ప్రయాణంలో రాత్రి పది గంటలకు చేరి అంబులెన్సు అటెండర్ దాసరి సుబ్బారావుని అతని ఇంటివద్ద దించి హాస్పిటల్లో అంబులెన్సును వదలి వెళ్ళటానికి వస్తుంటే రోడ్డుప్రక్కన వరుసగా జీవించే రిక్షా డ్రైవర్ల చుట్టు గుడిసెలు దాటి వస్తుంటే ఆ ఇళ్ళలో ఒక గుడిసె ప్రక్క నుండి అకస్మాత్తుగా ఒక రిక్షా అంబులెన్సుకు అడ్డంగా వచ్చింది. వెంటనే ఆ రిక్షాని తప్పించి వెళ్తుంటే అంబులెన్సుకు వెనుక భాగాన ఏదో తగిలిన శబ్దం వినిపించింది. అంబులెన్సును ఆసుపత్రిలో పెట్టి తాళాలు అప్పజెప్పి నడిచి ఇంటికి వస్తుంటే ఇందాక రిక్షా అంబులెన్సుకు అడ్డమొచ్చిన ప్రదేశంలో పదిమంది గుంపుగా నిలబడి వున్నారు. అదేంటో చూద్దానికి వెళ్తే తన అంబులెన్సుకి వెనుక భాగాన ఢీకొట్టిన రిక్షా డ్రైవర్ వారి మధ్యలో కూర్చుని ఉన్నాడు.

సామ్యేలు వారి దగ్గరు వెళ్ళి 'ఏమయింది?' అని అడిగాడు. 'ఏదో ఒక అంబులెన్సు ఈ రిక్షాని గుద్దివెళ్ళింది' అన్నారు. 'అంబులెన్సు అతని గుద్దితే అతను బ్రతుకుతాడా? ఇతనే అంబులెన్సును వెనుక వైపున గుద్దాడు' అని కూర్చున్న ఆ రిక్షా డ్రైవర్ని 'లేచి నిలబడు' అన్నాడు. అతను లేచి నిలబడ్డాడు. 'దెబ్బ ఎక్కడ తగిలింది?' అని అడిగాడు సామ్యేలు. 'తలకి' అన్నాడు రిక్షా డ్రైవర్. సామ్యేలు అతని తలను పరీక్షగా చూశాడు. ఎక్కడా దెబ్బకాని, రక్తంకాని కనిపించలేదు. 'ఎక్కడా దెబ్బ కనిపించదే' అన్నాడు సామ్యేలు. రిక్షా ముందు చక్రం వంగి మడతపడి వుంది. ఆ రిక్షా డ్రైవర్‌ది రేపల్లె. రేపల్లె రిక్షా డ్రైవర్లు ఒంగోలులో వందమంది దాకా వున్నారు. వారంతా దెబ్బ తగిలిన రిక్షా డ్రైవర్‌కి పరిహారం కట్టమన్నారు. 'పైసా కూడా కట్టను. నా తప్పేమి లేదు' అని 'అయినా దెబ్బ తగిలింది అంటున్నారు కదా! హాస్పిటల్‌కి వెళ్దాము' అని ఒక రిక్షా పిలిచి ఆ రిక్షా డ్రైవర్ని తీసుకొని గవర్నమెంటు హాస్పిటల్‌కి వెళ్ళాడు సామ్యేలు. అక్కడ డ్యూటీ డాక్టరు 'ఇతనిని హాస్పిటల్‌లో చేరిస్తే పోలీసులకి తెలియజేయాలి' అన్నాడు. కాని వాళ్ళంతా హాస్పిటల్ బండి కాబట్టి మీరు చేర్చుకోమని గొడవ చెయ్యటం ప్రారంభించారు. 'అతన్ని అడ్మిట్ చెయ్యండి సార్. రేపు ఉదయం ఇతనికి దెబ్బ తగిలిందో లేదో తెలుస్తుంది' అని చెప్పి ఇంటికి వచ్చాడు సామ్యేలు.

తెల్లవారి తొమ్మిది గంటలకు టుటౌన్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఫోన్ చేసి 'సామ్యేలు, రాత్రి ఏమి జరిగింది?' అని అడిగాడు. 'నేను పోలీసు స్టేషన్‌కి వచ్చి వివరిస్తాను సార్' అని చెప్పి పోలీసు స్టేషన్‌కి వెళ్ళాడు సామ్యేలు. అక్కడ రైటరు 'వాళ్ళకి ఏదైనా ఇచ్చి పంపించండి లేకపోతే అనవసరంగా కేసు అవుతుంది' అన్నాడు. 'సరే మీరు చెప్తున్నారు కనుక వాళ్ళకి ఏమి ఇవ్వాలో మీరే చెప్పండి' అన్నాడు సామ్యేలు.

సాక్ష్యము

# శ్రీమతి ఉండవల్లి ఉమా లక్ష్మణరావు

మాది పశ్చిమ గోదావరి జిల్లా, కోవూరు గ్రామము. మేము కమ్మవారము. మా తండ్రి ఉండవల్లి సత్యనారాయణ, తల్లి ఝాన్సీ. మాది హిందూ కుటుంబము. నాకు ఒక అక్క, ఇద్దరు తమ్ముళ్ళు వున్నారు. నేను బి.యస్సీ వరకు చదివాను. మా బంధువులలో కొందరు యేసుప్రభువును నమ్ముకున్నారు. వారి ద్వారా చిన్నతనములోనే యేసుప్రభువు మహిమ గురించి విన్నాను.

1985 అక్టోబరులో పశ్చిమ గోదావరి జిల్లా, కొమ్ముగూడెం వాస్తవ్యులు శ్రీ వట్టికూటి రామారావు, బుల్లెమ్మాయిగారి రెండవ కుమారుడు లక్ష్మణరావుగారితో వివాహము జరిగినది. వివాహమైన రెండు నెలలకు పై చదువు నిమిత్తం జపాను దేశమునకు వెళ్ళారు. తర్వాత ఒక నెలకు నేను కూడా జపాను దేశం వెళ్ళాను. ఒకటిన్నర సంవత్సరం తర్వాత పాలిమర్ డాక్టరేట్ తీసుకొని మావూరు వచ్చాము. 1987 ఆగష్టు నెలలో మాకు ఒక కుమార్తె జన్మించింది. మా వారికి 1987లో త్రివేండ్రంలో ఇస్రోలో సైంటిస్ట్‌గా ఉద్యోగం వచ్చింది. అందువల్ల 1988 ఫిబ్రవరిలో త్రివేండ్రంలో కాపురం పెట్టాము.

మేము జపాన్‌లో వున్నప్పుడు చాలామంది జపాను వారితో స్నేహం ఏర్పడింది. నా స్నేహితురాలు ఒకామె వెడ్డింగ్ డ్రస్ బ్రైడల్ మేకప్ సంస్థలో పనిచేసేది. ఆమె ఒకసారి క్రిస్‌మస్ పండుగ రోజున నన్ను క్రైస్తవ పెండ్లి కుమార్తెవలె తెల్లని గౌను వేసి తలకి వెయిల్ వేసి, పెండ్లి కుమార్తెవలె అలంకరించారు. మా వారికి పెండ్లి కుమారునిగా డ్రస్ వేశారు. మమ్మల్ని ఉంగరాలు మార్చుకోమని చెప్పి ఫోటోలు తీశారు. అప్పటికి మేము ఇంకా రక్షణలోనికి రాలేదు. ఇదంతా మేము రక్షణలోకివచ్చి యేసుప్రభువును మా స్వరక్షకునిగా అంగీకరించి బాప్తిస్మము తీసికొనటానికి ప్రభువు ప్రణాళిక అని మాకు తెలియదు. యేసుప్రభువును గురించి కూడా మాకు తెలిసింది స్వల్పమే.

తర్వాత మూడు సంవత్సరాలకు మాకు బాబు జన్మించాడు. త్రివేండ్రంలోనే ఒక స్థలము కొని ఇల్లు కట్టుకోవటం ప్రారంభించాము. మా వారు సైంటిస్ట్ అయినందున ఇల్లు కట్టించేటప్పుడు పనివారు పెట్టే ఇబ్బందులకు చాలా విసికిపోయారు. గోడల వరకు కట్టిన ఇల్లు ఆగిపోయింది. మేము చాలా బాధపడిపోయాము. భాష తెలియని ఊరు. సహాయం చేసే స్వంతవారు చాలా దూరంలో వున్నారు. ఎవరు సహాయం చేస్తారు? ఎవరు సహాయం చేసినా కొంత వరకే కదా!

అప్పుడు యేసుప్రభువు జ్ఞప్తికి వచ్చాడు. ఆయనను గురించి నాకు కొంచెమే తెలిసినా, ఆయన జీవముగల దేవుడు సహాయపడే దేవుడు అని ఆయనకు ప్రార్థించటం ప్రారంభించాను. అసలు నాకు ప్రార్థన చెయ్యటం కూడా సరిగా రాదు. అయినా నా హృదయంతో ప్రార్థించటం ప్రారంభించాను. ఇక్కడ సముద్రపు ఒడ్డున 'వెట్టికడ' చర్చి ఉంది. అక్కడకి వెళ్ళటం ప్రారంభించాము. ప్రభువు సహాయం చేశాడు. 1994 అక్టోబరు నాటికి ఇల్లు పూర్తయింది. ఆ సమయంలో ఒక మంచి క్రైస్తవ కుటుంబమును మా యింటి వెనకాల కాపురం వుండుటకు దేవుడు పంపించాడు. వారు మళయాళీలు అయినా చక్కగా తెలుగు మాట్లాడతారు. వారు హైదరాబాద్‌లో రైల్వే ఇంజనీరుగా పనిచేసి రిటైరై ఇక్కడ నివశించటానికి వచ్చారు.

ఇక్కడ పాస్టరు సురేష్ బెరియన్ ఇంగ్లీషు సర్వీసు ప్రారంభించారు. మేము ఆ సర్వీసుకు క్రమంగా హాజరయ్యేవారము. ఆ చర్చి పేరు పిలిగ్రిమ్స్ హైలాండు చర్చి. అందువలన యేసుప్రభువును గురించి ఇంకా ఎక్కువ తెలుసుకోగలిగాము. ఈ విధంగా పదమూడు సంవత్సరాల నుండి మా జీవితము ఆశీర్వాదకరంగా ముందుకు సాగుచున్నది. మా పిల్లలకు చిన్నతనం నుండి వారి హృదయములలో దేవుని వాక్యము నాటబడినది. తర్వాత నేను, నా భర్త బాప్తిస్మము తీసుకున్నాము. మా పాప స్వాతి ఇప్పుడు బి.టెక్. ఫైనల్ ఇయర్ చదువుచున్నది. మా బాబు చైతన్య రామకుమార్ ఇంటర్ చదువుతున్నాడు. వారిద్దరికి యేసు ప్రభువు మీద ఎనలేని ప్రేమ వుంది. వారిద్దరూ రక్షణ పొంది బాప్తిస్మము పొంది యున్నారు. వారి స్నేహితులకు కూడా యేసుప్రభువు ప్రేమను గురించి చెప్పటం సంతోషము.

(...మిగతా 30వ పేజీలో)

# సమాధి చేయుటా? లేక దహించివేయుటా?

చాలా చోట్ల సమాధుల తోటలు (శ్మశాన వాటికలు) నిండిపోతున్నాయి. మనం చేయవలసినదేమిటి? క్రైస్తవుల మైన మనము, మనకే అంతా తెలుసునన్నట్లు 'ఇలా చేస్తే బాగుంటుంది లేదా అలా చేస్తే బాగుంటుంది' అని నోటికి వచ్చినట్టు చెప్పరాదు. దేవుడు బైబిల్లో ఏమి చెప్పాడు? అదే నిజం! చారిత్రకంగా క్రైస్తవులు, తమ ప్రియుల మృత దేహాలను సమాధి చేశారని బైబిల్లో మనకు సులభంగానే కనబడుతుంది. దేవుని ప్రజలు మరణించారని మరియు వారు 'సమాధి చేయబడ్డారని వ్రాయబడి వున్న సందర్భాలు అందులో చాలా వున్నాయి. ఆదికాండములో యాకోబు ఇలా చెప్పాడు 'అక్కడనే వారు అబ్రాహామును అతని భార్యయైన శారాను పాతిపెట్టిరి. అక్కడనే ఇస్సాకును అతని భార్యయైన రిబ్కాను పాతిపెట్టిరి. అక్కడనే నేను లేయాను పాతిపెట్టితిని' (ఆది. 49:31). మనము మనుష్య దేహాన్ని అది ఏదో మనుష్య సంబంధము కాని పనికిరాని చెత్త లేక వ్యర్థ పదార్థంగా ఎన్నడూ పారవేయరాదు. ఒక శరీరాన్ని (దేహాన్ని) ఎంతో మంచి ఉద్దేశంతో గంభీరమైన ఊరేగింపుతో పాతిపెడతారు.

మనుష్యునిలో రెండు భాగాలైన శరీరము, ఆత్మ మరణమప్పుడు విడిపోతాయి. 'మన్నైనది వెనుకటి వలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును' ప్రసంగి 12:7. మొదటగా మన శరీరాలు, ఆదిలో అవి ఏమైయున్నాయో ఆ మంటికే తిరిగి పోవాలి. మనుష్యుడు పాపము చేసిన వెంటనే దేవుడు ఆదాముతో, 'నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారమును తిందువు; ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నై పోదువని చెప్పెను' ఆది. 3:19. మన శరీరాలు తిరిగి మంటికి చేరుతున్నప్పటికీ మనం మన్నును పాతిపెట్టడం లేదు! ఒక శరీరము పాతిపెట్టబడుతున్నది. అంతేకాదు, ఆ శవపేటికలోని శవాన్ని మనం దేవుని యెడల, మనుష్యుని యెడల వుండే గౌరవభావంతోను, కృతజ్ఞతాభావంతోను చూస్తాము. ఆ శరీరాన్ని మనం శ్మశాన వాటికకు తీసికొని వెళ్తాము. అక్కడ, ఆ శరీరము ఒక దినమున దేవుని శక్తితో ఎలా లేపబడుతుందో దాని గురించి ధ్యానిస్తాం, ప్రార్థిస్తాం! నేల లోపలికి (గుంటలోపలికి) ఆ శరీరాన్ని దించుతాం. గౌరవప్రదంగా మనం ఆ శరీరానికి వీడ్కోలు చెబుతాం, మరియు చనిపోయిన 'ఆ ఒకరు' మన జీవితాలలో దేనికి గురుతుగా వున్నారో దానినిబట్టి దేవునికి కృతజ్ఞతలు చెబుతాం!

రెండవదిగ, దేవుడు మన శరీరాలలో వుంచిన ఆత్మ, 'దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును'. మనుష్యుడు కేవలం ఒక పదార్థమైనట్టు వున్నాము, అనే అన్యమత ఆలోచనను లేఖనము పూర్తిగా తిరస్కరిస్తుంది. తిరిగి మంటికి చేరేది లేక ఏలాగు మన్నే అయినదీ అయిన శరీరాన్ని మనం పాతిపెట్టడాన్ని చూచిన క్రైస్తవేతరుడు ఎవరైనా మనల్ని సులభంగానే తెలివిలేని మూఢుల మనుకుంటాడు. అయితే మనము విశ్వాసమూలంగా సత్యమని ఎరిగిన దానిని వారు అర్థం చేసుకోలేదు! శరీరము సమాధి నుండి తిరిగి వస్తుంది! ఔను నిజమైన సజీవ శరీరము బయటికి వస్తుంది.

నిజానికి మనం 1థెస్స. 4:16లో 'క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు' అని చదువుతాము. ఈ లేవడమే సమాధి నుండి మృతదేహం బయటికి రావడం! ఇది వరకే మన్ను అయివున్న ఈ శరీరము ప్రపంచమంతటా వెదజల్లబడి వున్నప్పటికీ, దేవుడు, ఆదిలో మట్టి నుండి నరుని తయారు చేసిన సృష్టికర్తయైన దేవుడు, అదే మట్టి నుండి ఈ శరీరాన్ని పునర్నిర్మిస్తాడు. ఆయన ఇదివరకే ఒకసారి చేసి వున్నాడు. మరలా ఆయన దానిని చేయగలడు!

**పునరుత్థానము, ఒక ఆత్మకు తిరిగి ప్రాణం రావడంగురించి కాదు!**

ఇక్కడ జీవించిన వారి ఆత్మలు నేడు పరలోకంలోనో లేక నరకంలోనో, సజీవంగా వున్నాయి! లేఖనాలు, ఆత్మ నిద్ర గురించి ఎన్నడూ ఏమీ చెప్పలేదు గాని శరీరనిద్ర గురించి చెప్పాయి అందుచేత నిద్రించిన శరీరాన్ని పరుండ

(...మిగతా 30వ పేజీలో)

ఎంతకాలం?

# ఆ అమ్మాయిని ఏడిపించాలని

**(డా॥ పి. సతీష్‌కుమార్, కల్వరి టెంపుల్, హైదరాబాద్‌వారి రచన)**

ఏరా! ఏవరా అమ్మాయి? అని ప్రశ్నించాడు రవి. ఏమోరా క్రొత్త పిల్లలా వుంది అన్నాడు శ్రీకాంత్. ఏరా! ఇప్పటికే ఎంతోమంది జీవితాలతో ఆడుకున్నావు. ఇప్పుడున్న వాళ్ళు సరిపోనట్టు ఎందుకురా ఈ పనికిమాలిన వేషాలు అని అన్నాడు శ్రీకాంత్! అబ్బో పుట్టుకొచ్చాడండీ పెద్ద భక్తుడు. నీకున్న భక్తి నీలోనే దాచిపెట్టుకో! నీ చేత నీతులు చెప్పించుకోడానికి గాజులు తొడిగించుకోలేను అన్నాడు రవి. అది కాదు రవి, మనం ఏది విత్తుతామో దాన్ని కోయక తప్పదు. నీవు అమ్మాయిలను ఏడిపించినట్టుగా వారితో వేళాకోళం చేసినట్టుగా ఎవరైనా నీ చెల్లిని చేస్తే నువ్వు ఒప్పుకుంటావా? అని అన్నాడు శ్రీకాంత్. కాళ్ళు చేతులు తీసేస్తాను అని పౌరుషంగా అన్నాడు రవి. నువ్వు ఏడ్పించే అమ్మాయిలకు కూడా అన్నయ్యలు వుంటార్రా! వాళ్ళు నీలా మృగంలా ప్రవర్తిస్తే ఒకరోజు నీ చెల్లెలు జీవితం కూడా..! ఆపరా! నీ అధిక ప్రసంగం వింటున్నాను గదా అని నీ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నావు అన్నాడు. లేదురా! ప్రేమతో చెపుతున్నాను. నీవు చేస్తున్న పాపాలు ఒకరోజు నిన్ను సజీవంగా సమాధి చేస్తాయి. తర్వాత ఏడ్చినా ప్రయోజనం వుండదు, దయచేసి నా మాట విను అని రవిని బ్రతిమాలాడు శ్రీకాంత్.

చిన్నప్పటి నుండి పనికిమాలిన పుస్తకాలు చదవడం, బూతు సినిమాలు చూడడం, చెడు స్నేహితులతో సమయాన్ని పాడుచేసుకోవడం అలవాటు అయిపోయింది రవికి. ఇప్పుడు రవి వీటన్నిటికీ బానిసైపోయాడు. ఎవరు ఏమి చెప్పినా అర్థము కాదు, అర్థమయినా తన జీవితాన్ని మార్చుకోలేనంతగా దిగజారిపోయాడు. తన భవిష్యత్తును గురించిన ఆలోచన లేదు, చదువు సంధ్యలపట్ల ఏనాడో శ్రద్ధను కోల్పోయాడు. అతనికి మిగిలిదల్లా తాను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చెల్లించడమే. ఏమైపోతాడో ఏమో! అంటూ విచారించాడు శ్రీకాంత్. కొన్ని నెలలు గడిచాయి.

ఆ క్రొత్త కాలేజీ హాస్టల్లో అంతా సంతోషంగా ఆడుకుం టున్నారు. కొంతమంది టీ.వి. చూస్తున్నారు. ఆ హాస్టల్ ఎప్పుడూ సందడిగా వుంటుంది. చీకటి పడేవరకు క్రికెట్ ఆడిన ఆనంద్, హాస్టల్‌కు వచ్చి తన రూమ్ తలుపు గెంటి లైటు వేశాడు. హఠాత్తుగా లైటు వేసేసరికి వెంటనే తన కళ్ళు తుడుచుకుంటూ ఏమీ కానట్టు నటించబోయాడు లోపల వున్న రవి. రవి! అంటూ దగ్గరకు వచ్చాడు ఆనంద్. చాలాసేపటి నుండి ఏడుస్తున్నట్టు రవి కళ్ళు వుబ్బిపోయి వున్నాయి. అందరితో సరదాగా వుండవలసిన వయస్సులో ఈ విధంగా ఒంటరిగా కుమిలిపోవడం? నువ్వు గమనించావో లేదో కానీ నేను గమనిస్తూనే వున్నాను. నీవు చాలాసార్లు ఈ విధంగా దుఃఖిస్తూనే వుండడం నేను చూశాను. ఎందుకనీ! ఎప్పుడూ ఏడుస్తూనే వుంటున్నావు ఏంటీ నీకున్న సమస్య? ఎవరైనా మోసం చేశారా? గుండెల్లో గాయం ఎంతో లోతుంటేగానీ ఈ వయస్సు కుర్రాళ్ళు ఇంతగా కుమిలి కుమిలి ఏడవరు. ఏంటీ చెప్పు! అని బ్రతిమిలాడాడు ఆనంద్.

అందుకు రవి చేసిన పాపం చెప్పుకుంటే పోతుందం టారు. కాని నేను చేసిన పాపం, దాని ఫలితంగా జరిగిన ఘోరం ఎవరికి చెప్పినా పోదు అంటూ చేతుల్లో ముఖం పెట్టుకొని భోరున ఏడ్చాడు. ఇది చూసిన ఆనంద్‌కి ఏమీ అంతు పట్టలేదు. ఏదో ఘోరమైన పని చేశాడు అని మాత్రం గ్రహించాడు. కొంతసేపైన తరువాత... ఆనంద్ నా గుండెల్లో వున్న గాయాన్ని నీతో పంచుకుంటాను. ఎవరితో చెప్పవు కదూ అని అంటూ... ఆ రోజు కూడా అమ్మాలను ఏడ్పించాలని వారి వెంట వెళ్తూ వున్నాను. అమ్మాయిల వెంటపడి వారిని పాటల ద్వారా, నా ప్రవర్తన ద్వారా హింసించటం తద్వారా లోబడిన వారి జీవితాలను నాశనం చేయడం నాకు అలవాటు అయిపోయింది. ఒక అమ్మాయి తెల్లని పంజాబీ డ్రెస్ వేసుకొని తన స్నేహితులతో కలసి వెళ్తుంది. వెనుక నుండి ఆ అమ్మాయిని చూసిన నా కళ్ళు పాపపు పొరలతో నిండిపోయాయి. వెనుక నుండి ఆ అమ్మాయిని ఉద్దేశించి అసభ్యకరమైన పాటను పాడడం మొదలుపెట్టాను. అది తట్టుకోలేక ఆ అమ్మాయి వెనక్కి తిరిగి చూసింది. అంతే! ఆ అమ్మాయి ఎవరో కాదు తన స్నేహితురాలి డ్రెస్ వేసుకున్న నా సొంత చెల్లెలు. ఆ పాడు పాటలు పాడుతూ

(...మిగతా 22వ పేజీలో)

# దేవుడు నమ్మదగినవాడు

ప్రభువు నందు ప్రియమైన పాఠకులారా ! 'దేవుడు నమ్మదగినవాడు' అనే సంగతి మనకందరికీ తెలిసిన విషయమే. కాని మనము మాట్లాడే ప్రతి మాట, నమ్మే ప్రతి విషయమూ వాక్యానుసారంగా ఉండాల్సిన అవసరముంది. కాబట్టి కొన్ని బైబిలు వాక్యాలు మీకు చూపించాలని నా ప్రయత్నము.

మొదటిగా మనము 1కొరింథీ.1:9 చూద్దాం "మన ప్రభుఉవైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసము నకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు". అపొస్తలుడైన పౌలు తన స్వానుభవము వలన వ్రాసిన వాక్యములివి. 2కొరింథీ.1:18లో ఇంకొకసారి "దేవుడు నమ్మదగినవాడు గనుక మేము మీకు చెప్పిన వాక్యము అవునని చెప్పి కాదనునట్టుగా వుండలేదు" అని చెప్తున్నాడు. యెషయా 65:16లో "దేశములో తనకు ఆశీర్వాదము కలుగవలెనని కోరువాడు నమ్మదగిన దేవుడు తన్నాశీర్వదింప వలెనని కోరుకొనును దేశములో ప్రమాణము చేయువాడు నమ్మదిన దేవుని తోడని ప్రమాణము చేయును" అని వ్రాయ బడి వుంది. అపొస్తలుడైన పౌలు తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక 2:13లో "మనము నమ్మదగని వారమైనను ఆయన నమ్మదగినవాడుగా ఉండును" అని వ్రాసి యున్నాడు.

1యోహాను 1:9లో "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" అని వ్రాయబడి వుంది. ఆయన నమ్మదగినవాడు గనుక మన పాపములను క్షమిస్తాడు అని వుంది గదా. అసలు పాపమంటే ఏమిటి అని ధ్యానము చేసినపుడు దైవ వాక్యములో నుండి నాలుగు అంశాలు మీ ముందు వుంచుచున్నాను.

**1. ఆజ్ఞాతిక్రమము పాపము :** 1యోహాను 3:4-6లో ఈ విషయం మనం గమనించగలము. "పాపము చేయు ప్రతి వాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయునయందు పాపమేమియు లేదు. ఆయనయందు నిలిచియుండు వాడెవడును పాపము చేయడు". పాపము చేయకుండా ఉండేందుకు మార్గము కూడ ఇక్కడ వ్రాయబడి వుంది. యేసుప్రభువునందు ఎల్లప్పుడూ నిలిచియుంటే పాపము చేయకుండా ఉండగలము.

**2. దుర్నీతి పాపము :** "సకల దుర్నీతియు పాపము" అని 1యోహాను 5:17లో చూడగలము. మనము దేవునియందు నిలిచియున్నప్పుడు నీతిమంతులముగా నిలువబడగలము. మన దగ్గర యేసుప్రభువు అనే నీతిలేనప్పుడు దుర్నీతిలో వుంటాము.

**3. మేలైనది చేయగలిగి చేయలేకపోవడం పాపము :** ఈ వాక్యము యాకోబు 4:17లో చూస్తాము. మనము ఎన్నోసార్లు ఇతరులకు మేలు చేయగలగియుండియు చేయకుండా వుంటాము. అది పాపమని మనలో చాలామందికి తెలియదు. మనము క్రీస్తులో నిలిచియుంటే మనకు స్వతహాగానే మేలుచేసే బుద్ధి పుడుతుంది. కాబట్టి ఈ పాపములో పడకుండా ఉంటాము.

**4. విశ్వాస మూలము కానిది ఏదో అది పాపము :** అని రోమా 14:23లో చూస్తాము. మనము ఏ పని చేసినా అది యేసుప్రభుఉవునందు మనకున్న విశ్వాసము ద్వారా చేయాలి. మనము విశ్వసించిన ప్రభువు మనతో వుంటే మనము ఏ పాపమూ చేయజాలము.

యేసుప్రభువును తన స్వంత రక్షకునిగా స్వీకరించిన ప్రతివానికి పైన పేర్కొన్న పాపములన్నిటి నుండి క్షమాపణ, విడుదల మన నమ్మదగిన దేవుడు దయచేస్తాడు.

1కొరింథీ.10:13లో మనము చూసినప్పుడు ఈ విధంగా వ్రాయబడి వుంది. "సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏమియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును". ఇక్కడ ప్రభువు మన శోధనలో కూడా మనతో వుండునను మాట ఖచ్చితంగా వ్రాయబడి వుంది.

2థెస్స. 3:3లో చూచినట్లయితే "ప్రభువు నమ్మదగినవాడు; ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వము నుండి కాపాడును" అని వ్రాయబడియుంది.

ఇంత గొప్ప నమ్మదగిన దేవుడు మనకు బైబిలు ద్వారా ఎన్నో వాగ్దానాలు ఇచ్చియున్నాడు. ఆ వాగ్దానాలు, మాటలు అన్నీ నమ్మదగినవి అని మనకు తెలిసినపుడు మనకు ఎంత సంతోషము గదా!

యెహోవా మాటలు పవిత్రమైనవి, నిలకడగా వున్నవి కనుక మన హృదయాల్లో భద్రపరచుకోవాలి అని దావీదు మహారాజు కీర్తనల గ్రంథంలో చెప్తున్నాడు. ప్రభువు మాటలు నమ్మినందున మరియ ధన్యురాలు అని లూకా 1:45లో వ్రాయబడియుంది. నమ్మదగిన దేవుని నమ్మదగిన మాటలు నమ్ముట వలన మనమంతా కూడా ధన్యులమవుతామని ప్రభువు నామమున మీకందరికీ తెలియజేయుచున్నాను.

బైబిలు గ్రంథమంతా నమ్మదిన దేవుని మాటల మూట. మనకు ఆయన ఇచ్చిన కొన్ని ఆదరణ వాక్యాలు మనము గుర్తు చేసికొని తద్వారా సంతోషము పొందగలము. హెబ్రీ. 13:5లో "నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" అనే గొప్ప వాగ్దానము యిచ్చి యున్నాడు. యోహాను 10:14లో మనము ఆయన గొఱ్ఱెలమనియు, మన ముందుండి ఆయన మనలను నడిపిస్తాడనే వాగ్దానము చూస్తున్నాము. "యథార్థముగా ప్రవర్తించు వానికి ఆయన యే మేలును చేయక మానడు" అని కీర్తనలు 24:11లోను, యెహోవా ఆశీర్వదించిన యెడల అది ఎన్నటికిని ఆశీర్వదింపబడియుండును" అని 1దిన. 17:27లోను చూడగలము.

ఇంతగొప్ప నమ్మదగిన దేవుడు ఇంత గొప్ప వాగ్దానాలు మనకిస్తూ వుంటే ఇక మనకు లోటేముంది? ఈ సందేశము చదివిన వారంతా యేసుప్రభువును నమ్మి దీవెనలు పొందాలని ప్రభువు పేరిట ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

**- బి. విమలారెడ్డి, హైదరాబాద్**

---

(20వ పేజీ తరువాయి...)

తన వెంటపడింది సొంత అన్నే అని నిర్ఘాంతపోయి, ఆ అవమానాన్ని తట్టుకోలేక పరుగు పరుగున వెళ్ళిపోయింది చెల్లి. వెంటనే క్షమాపణ కోరుదామని వెంట పరుగెత్తాను. అప్పటికే ఘోరం జరిగిపోయింది. పరుగు పరుగున వెళ్ళి రైలు క్రిందపడి నా కళ్ళముందే నా పాపానికి బలైపోయింది. నా చెల్లెలు శవం ప్రక్కన నేను పడి ఏడుస్తుంటే చుట్టుప్రక్కల జనమంతా అయ్యో పాపం చూడముచ్చగా వుంది, ఎందుకు ఆత్మహత్య చేసుకుందో అన్నవారి ప్రశ్న ఇప్పటికీ నన్ను కలచి వేస్తున్నాయి. ఛీ! ఛీ! నా పాపం యొక్క శిక్ష ఇంత దారుణంగా వుంటుందని తెలిస్తే... అయ్యో! నేను ఈ ఘోరమైన పనులు చేసేవాడిని కానే కాదు అని గుండె పగిలేలా ఏడ్చాడు రవి.

ప్రియ స్నేహితుడా! నీవు చేస్తున్న పాపాలనుబట్టి ఘోరాలు జరుగక ముందే నీ పాపం పండక మునుపే నీ జీవితాన్ని మార్చుకో! లేదా ఫలితం అనుభవించక తప్పదు సుమా!

"మనము పోకిరి చేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులయందు నడుచుకొనుటకు గతించిన కాలమే చాలు" 1పేతురు 4:3.

---

## గొప్ప ఆహ్వానము

ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు

# సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.

స్థలము : యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రెయర్ హాల్ దగ్గర, ప్రార్థన కొండ (ఒంగోలు కొండ),

కొండమిట్ట, ఒంగోలు - 523 001

మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు చేయబడును

రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.

# Christians the Non-Violent Community

Christians are said to be the inoffensive community noted for forbearance and never retaliative even in the times of great oppression right from the first century. In the early centuries, they were very much persecuted and killed mercilessly in different ways like burning them, throwing them in boiling oil or water and by crucifixion especially in the time of the emperor Nero of Rome. Nero with an intention of rebuilding Rome, set fire to the old buildings and threw the blame on Christians and the Romans killed the Christians burning them in order to give light in the nights. In all their tribulations and utmost humiliation Christians never retaliated nor did nor did any tit for tat. This quality of patience and forbearance was mainly due to the teachings of Jesus to turn the other cheek and thus imitate Jesus and wait upon God to whom the vengeance belong.

To this day the same attitude continues and maintained in the Christian community amidst all kinds of atrocities and harassment in various States of our Country. For the past ten years the atrocities on Christians have been mounting gradually in a planned method especially in States like Orissa, Madhya Pradesh and Karnataka. Let us bring to our mind some snap shots of what happened in these states recently. The killing of V.H.P. Leader Swamiji Lakshmananda Saraswathi and four other associates in Orissa by suspected Maoists on 23rd of August, 2008 let to anti-Christian attacks with Churches torched and some Christians burned alive which reminds people the rule of Nero in Rome according to the Church history. Accusing local Christians of killing their leader the Hindu extremists set an orphanage on fire in Khuntapali village in Borhgarh District and burned a Catholic Nun to death according to the All India Christian Council. The extremists in Nuagon of Kandhamal District also burned alive a man suffering from paralysis, whose identity and religion were still unknown and assaulted Christian Pastors. They launched arson attacks on at least 10 Churches, Prayer Houses in various parts of the State and made inflammatory speeches accusing Christians of killing Saraswathy. Christians to this day continue to suffer in Orissa State and many Christians have fled to jungles to save their lives. Legal intervention is sought by the Archbishop the Cuttack who approached the Supreme Court seeking C.B.I. probe into the violence against Christians in Orissa.

Recently in Andhra Pradesh on 17th August 2008, the mutilated body of Father Thomas 38 was found on a deserted road near Yellareddy Town of Nizamabad District. He was burnt in Jabalpur of Madhya Pradesh. On September 7th two Churches in Karnataka were attacked. In Devenagers District of Karnataka the extremists damaged a Church in Baada Village. In Chattisgarh the activists misbehaved with Nuns for which the Christian Organisations have taken strong objection and demanded arrest of the accused and also for security.

How long these atrocities and misbehaviour in our sacred India, from the hands of the Hindu extremists should be borne by Christian Minority? Our country is a Country of many religious where religious tolerance and religious harmony taught by

Mahatma Gandhi and Nehru should be practised for peaceful co-existence. If their teachings are thrown to the winds, the country will be in a great confusion and chaos and become loathsome in the eyes of the whole world. Is India, a country meant only for hindus? It is not so with other countries like England, America or any other Christian Country where all Indians irrespective of their religion are treated honourably on par with their citizens. It is high time that the hindu extremists learn a lesson from such countries wherein all Indians of different religions live happily though they are in minority in their countries.

The allegation levelled against the Christians in India is that their Pastors are indulging in coercive conversions which is far from truth. Christianity never encourages nor supports conversions under compulsion which is against the teaching of the Bible which says "Let your light so shine before men that they may see your good works and glorify God who is in heaven". Amidst all these exposures to all kinds of atrocities in India, Christians never retaliated not turned to any kind of unpleasant activities at any time except to organise unprovoking rallies to march and submit a petition to Government officials for support and protection. Their only weapon is forgiving like Mrs. Gladys of Orissa who forgave the killers of her husband & two sons Mr. Stanes a Missionary killed by hindu extremists.

The constitution of our country gives freedom of religion and freedom to preach. Anyone is free to embrace any religion of his own choice without compulsion from outside. The Christians in India are loyal to their country and all people, imparting education to all in their institutions irrespective of religion, treating the sick and the suffering in their hospitals, running orphanages, homes for the aged and lepers, Schools for the Blind, Schools for the Deaf and Dumb and the visually handicapped admitting children irrespective of religion, co-operating with the Government in all respects. If that is the service that Christians are doing for the country why should they be treated as enemies and aliens by the extremists?

It is therefor very much hoped that the Government of India at all levels will take stringent steps to curb all activities of persecution on Christians and to protect them, their Churches and properties.

Let India be a country for non-violence and real peaceful coexistence.

**Rev. Dr. P.J.Pancharatnam**
Retired Pastor
Holy Cross Cathedral
Nandyal



## ఎస్.యం.ఎస్. పరిచర్య

ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో **9908822365** నెంబరును సంప్రదించగలరు.

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు ప్రియులు **ఎ.యన్.ఆర్.జక్కంగారు** ప్రతినెల రూ.1000/- అందించుచున్నారు. వారికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



క్విజ్ 49

# డిసెంబర్ నెల ప్రశ్న?

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. సమూయేలు గ్రంథములో చెప్పబడిన న్యాయాధిపతులు ఎవరు? ఎందరు?**

**జవాబుల కొరకు 1సమూయేలు గ్రంథం చదవండి**

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| రెవ. డా॥ శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ హుస్సేనయ్య | బెస్తవారిపేట | 1000 |
| రెవ. బి. శాంసన్ | ఒంగోలు | 1000 |
| అపొ. ఎబినెజరు | హైదరాబాద్ | 500 |
| శ్రీ విలియంబోడా | రేపల్లె | 500 |
| శ్రీమతి జయమ్మ | కావలి | 200 |
| శ్రీ జె. ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీమతి ప్రభావతి | బిట్రగుంట | 150 |
| శ్రీమతి అరుణా రమేష్ | చెన్నై | 150 |

**నవంబర్ నెల ప్రశ్నలకు జవాబులు :**

1. **జవాబు:** (ఎ) సమృద్ధిగలదాననై మోయాబునకు వెళ్ళితినని నయోమి అన్నది (రూతు 1:21). కనుక కరువును తప్పించుకొనుటకు కాదుగాని కరువుతో బాధపడే తోటివారి నుండి తప్పించుకొనుటకే ఎలీమెలెకు మోయాబు వెళ్ళివుంటాడు. (బి) ఆస్తిని అమ్మకుండా మోయాబు వెళ్ళాడు (4:3), (సి) పది సంవత్సరములు మోయాబులో నివశించారు.

2. **జవాబు :** చనిపోయిన వానిపేరు స్థిరపరచుటకు అతని స్థలము యొక్క ద్వారము నుండియు అతని సహోదరుల నుండియు కొట్టివేయబడక వుండునట్లు మహ్లోను భార్యయైన రూతును బోయజు పెండ్లి చేసుకున్నాడు (4:10). ద్వితీ. 25:5-10 చదివినప్పుడు జ్యేష్టుని ఇల్లు నిలబెట్టుటకు దేవుడిచ్చిన ఆజ్ఞ అని మనం తెలుసుకుంటాము. కాబట్టి మహ్లోను జ్యేష్టకుమారుడు.

**ప్రయత్నించిన వారు :**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి పి.జె. సత్యవాణి, తెనాలి**
**శ్రీమతి యం. సత్యవతి జాకబ్, నెల్లూరు**
**శ్రీ బి.ఎ. లాజరస్, నిడదవోలు**
**శ్రీమతి సి.హెచ్. సంపూర్ణ సొలొమోన్, నర్సరావుపేట**

## చందా వివరములు

**హన్నాకృప పత్రిక ప్రతినెల 1వ తేదీన ఒంగోలులో పోస్టు చేయబడుతుంది. ఇంతవరకు ఒక్క నెలైనా ప్రచురణ తప్పిపోలేదు. పత్రికకు వచ్చే సహాయము ప్రతి రూపాయిని మేము ప్రతినెలా పత్రికలో ప్రచురిస్తున్నాము. ఆ పట్టికను పరిశీలిస్తే పాఠకులైన చందాదారుల వలన ఈ పత్రిక నడిపించబడుట లేదని, ప్రభువును ప్రేమించిన బిడ్డలు ప్రభువుచే ప్రేరేపించబడి ఆర్థిక సహాయం చేస్తున్న వారి ద్వారా మాత్రమే ఈ పత్రిక నడిపించబడుతుందని తెలుస్తుంది. కనుక చందా వివరములను పత్రికలో ప్రచురించటం లేదు. ప్రేరేపించబడిన వారు ఆన్‌లైన్ ద్వారాగాని, మనియార్డరు ద్వారాగాని, స్వయముగా గాని అందించవచ్చును. అలా పంపిన వారు 9866716506 ద్వారా మాకు తెలియజేయ మనవి**

**– చీఫ్ ఎడిటర్**

సాక్ష్యము

# కీ.శే. రెబ్బా ప్రసాదరావు

ప్రసాదరావు ఉపాధ్యాయునిగా పనిచేయుచు రక్షింప బడిన మొదటి దినములలో దివారాత్రులు ప్రార్థన చేస్తూ వాక్యం చదువుతూ వుండెడివారు. నశించు ఆత్మలపట్ల భారము కలిగి ప్రార్థించెడి వారు. అనేకమంది మారుమనస్సు పొందుచు మార్చబడుచుండిరి. రోగులు స్వస్థత పొందు చుండిరి. అప్పటి మిషనరీ పీరీ దొరగారు ప్రతి ఆదివారము బాప్తిస్మములు యివ్వటానికి ప్రసాదరావు దగ్గరకు వెళ్ళవలసి వచ్చేది. అందుచే మిషనరీ వారు ప్రసాదరావు, లూదియమ్మలను పిలిచి వేదాంత విద్యను (బైబిల్ ట్రైనింగ్) అభ్యసిస్తే మంచిదని చెప్పి థియాలజి స్టడీకి రాజమండ్రి వెళ్ళవలసినదిగా తెలిపారు. ప్రసాదరావు దగ్గర డబ్బులేదు. నాలుగు వందల రూపాయలు కావాలని ప్రసాదరావు తన తండ్రి దగ్గరకు వెళ్ళి అడిగితే ఇవ్వలేదు. ఎంతో వేదనతో తిరిగి వచ్చారు ప్రసాదరావు. జాన్‌గారు ప్రార్థన చేయగా సముద్రము నుండి బంగారము వస్తుందని ప్రభువు చెప్పాడు. అదే సమయంలో దోవా జాన్‌సైమన్ దిండి గ్రామ్‌లో సముద్రము దగ్గర ప్రార్థన చేసుకొనుచుండగా అలల వెంట బంగారు గొలుసు కొట్టుకొని వచ్చి ఆయనకు దొరికింది. అది పట్టుకొని యింటికి వెళ్ళి ప్రభువా దీన్ని ఏమి చెయ్యాలి అని సైమన్ ప్రార్థించగా పెనుమూడిలో జాన్‌గారికి యివ్వమని స్వరము ద్వారా ప్రభువు మాట్లాడిరి. సైమన్ వెంటనే బయలుదేరి పెనుమూడి వెళ్ళి గొలుసు యిచ్చి నా భారం తీరింది అని చెప్పాడు. యేసుప్రభువు ప్రార్థన విని ప్రార్థనకు జవాబిచ్చే దేవుడని నమ్మి స్తుతించారు. ఆ గొలుసును అమ్మినప్పుడు రాజమండ్రి ప్రయాణమునకు వారికి కాలవసి నంత పైకము వచ్చింది. రాజమండ్రి చేరినప్పటి నుండి ప్రసాదరావు, లూదియమ్మలు కన్నీటితో ఉపవాసముతో ప్రార్థన చేయుచుండిరి. బైబిల్ ట్రైనింగ్ చదువుతున్న వారికి, అనేకులకు ప్రసాదరావు దంపతులు వింతగా వుండేవారు. ప్రభువు అక్కడ వారి ద్వారా అనేక గొప్ప కార్యములు చేయుచుండెను.

బైబిలు కాలేజీలో వుండగా రేచల్ అనే థియాలజీ చదివే స్త్రీకి తేలు కుట్టింది. ఎన్ని వైద్యాలు చేయించినా స్వస్థత లేదు. ప్రసాదరావు దగ్గరకు వచ్చి ప్రార్థించమనిరి. ప్రార్థించు చుండగా ప్రభువు ఆమెను స్వస్థపరిచెను. ఆ వార్త థియలాజికల్ కాలేజీ అంతా వ్యాపించెను. అప్పుడు అదే కాలేజీలో చదువుచున్న ఆశీర్వాదం అనే విద్యార్థి తేలు ఆయనకు కుట్టాలని, ఆ బాధ ఆయన శరీరంలో పైకి ఎక్కాలని, ప్రసాదరావు ప్రార్థన చేస్తే ఆ బాధ దిగాలని ఎగతాళి చేశాడు. అదే రోజు సాయంత్రం ఆశీర్వాదం వాళ్ళ యింటి దూలం మీద చెయ్యపెట్టగా తేలు నిజంగానే కుట్టింది. తేలు విషముతో బాధపడుతూ ప్రసాదరావు దగ్గరకు వచ్చి తన కొరకు ప్రార్థన చేయమని బ్రతిమాలెను, ప్రసాదరావు ప్రార్థన చేసిన వెంటనే ప్రభువు ఆశీర్వాదమును స్వస్థపరచెను. అందరూ ప్రభువును బహుగా మహిమ పరచిరి. ప్రసాదరావును ఘనపరచిరి.

రాజమండ్రిలో ఉండగా ఒకసారి ఆరు దినములు కరువు దినాలు. బియ్యం కూడా దొరకలేదు. రేషన్‌కార్డుపై యిచ్చిన బియ్యం ప్రసాదరావు కుటుంబమునకు సరిపోవడం లేదు. చాటుగా తెచ్చుకోవడం ప్రసాదరావుకు యిష్టంలేదు. చాలిచాలని బియ్యంతో కుటుంబం కాలము గడుపుచుండిరి. ప్రార్థన చేయుచు ప్రభువు సహాయము కొరకు కనిపెట్టు చుండిరి. తెల్లవారు ఘామున విక్టోరియమ్మ అనే బైబిలు క్లాసు స్త్రీ మూడు కిలోల బియ్యం తెచ్చి లూదియమ్మకిమ్మని ప్రభువు చెప్పాడని యిచ్చి, 'నా భారం తీరిపోయింది' అని చెప్పింది. అప్పుడు అందరూ మోకరించి దేవుని స్తుతించిరి. సమయాను కూలంగా ప్రభువు ప్రసాదరావు దంపతులకు సహాయం చేయుచుండెను. అరుణోదయమున దేవుడు తప్పక సహాయం చేస్తాడనటానికిది రుజువైయుంది.

చదువుతూ వేసవి సెలవులకు యింటికి వచ్చిరి. తన మిత్రులైన నండూరి వందనం, దోవ జాన్‌సైమన్ (దాస్ ప్రతాప్‌లతో కలసి సేవ కొరకు ప్రార్థించిరి. బుర్రకథ తయారు చేసికొని చెప్తే బాగుంటుందని దేవునిచే ప్రేరేపించ బడిరి. ఆ సమయంలో 'ఆశ్చర్యకరమైన శక్తియు, అధిక బుద్ధియు అనుగ్రహించువాడు ఆయనే అని ప్రసాదరావుతో ప్రభువు మాట్లాడిరి. ప్రభువు అనుగ్రహించిన జ్ఞానము కొలది వీరు ముగ్గురు కలసి నాలుగు బుర్రకథలు తయారు చేసికొనిరి. ఆ సెలవు దినములన్నిటిలో వివిధ గ్రామాలలో ప్రసాదరావు

కథకునిగాను, వందనం, సైమన్‌లు వంతలుగాను వుండి బుర్రకథ చెప్తుంటే అనేకులు మార్చబడిరి.

రాజమండ్రి బైబిలు ట్రైనింగ్‌కు వెళ్ళిన తరువాత అక్కడ వున్న పాస్టర్ల కొరకు ట్రైనింగ్ చదువుతున్న విద్యార్థుల రక్షణ కొరకు ప్రసాదరావు నిత్యం భారముతో ప్రార్థిస్తూ వుండేవారు. ప్రథమ ఫలాల పండుగ రోజున రాత్రిపూట కాలక్షేపం కొరకు పిలువబడిన వ్యక్తి రాకపోవుటచే బుర్రకథ చెప్పవలసినదిగా ప్రసాదరావును కాలేజి సిబ్బంది కోరారు. అయితే ప్రసాదరావు బుర్రకథ వంతలైన జాన్ సైమన్ మద్రాసులోను, నందూరి వందనం గుంటూరు ఎ.సి. కాలేజిలోను చదువుచుండిరి. వందనంగారిని పిలిపించిరి. ఆశీర్వాదంను రెండోవంతగా పెట్టుకొని మారుమనస్సు, రక్షణానుభము మీద 'సంఘపెద్ద సామ్యేలు' అను బుర్రకథను ప్రసాదరావు చెప్పిరి. ఆ రాత్రి అనేకులు ప్రభువును విశ్వసించిరి. బైబిలు కాలేజినందు ఒక ప్రార్థనా గుంపు సిద్ధపరచబడింది. అప్పటి నుండి ఏకత్వంతో ప్రార్థన చేసే గుంపు బైబిలు కాలేజిలో తయారయ్యింది. రాజమండ్రిలో మూడు సంవత్సరములు బైబిలు ట్రైనింగ్ అయిపోయిన తరువాత పెనుమూడి తిరిగి వచ్చిరి.

బైబిలు ట్రైనింగ్ పూర్తి చేసి తిరిగి వచ్చిన తరువాత ప్రసాదరావును లూథర్ మిషనరీస్‌వారు కేటికిష్టు (ఇవాంజలిస్టు)గా నియమించిరి. తూర్పుపాలెం, ఓలేరు, పేటేరు, ఊలుపాలెం, నల్లూరిపాలెం అనే గ్రామాలలో దేవుని పరిచర్యను జరిగించిరి. వివిధ ప్రాంతాలలో సువార్త కూటములు ఏర్పాటు చేయుట, అనేకులు స్వస్థపరచబడుట మిషన్ వారికి ఆటంకముగా వుండెను. స్వస్థత ప్రార్థనలు చేయుట, దయ్యములు వెళ్ళగొట్టుట, ప్రత్యేక కూటములు ఏర్పాటు చేయుట చేయకూడదని మిషన్‌వారు ప్రసాదరావును హెచ్చరించిరి. ఖండితముగా ఆజ్ఞాపించిరి. ప్రభువు చిత్తము నెరవేర్చుట నా విధి అని ప్రసాదరావు బదులు చెప్పిరి. ప్రసాదరావు ఉపాధ్యాయునిగా, కేటికిష్టుగా వున్న సమయంలో అనేక స్వస్థతలు యేసు నామములో చేసిరి.

లూథర్ మిషన్‌లో ఇవాంజలిస్టుగా పనిచేస్తున్న ప్రసాదరావుకు సువార్తసేవలో అనేక ఆటంకములు కలిగెను. తనతోటి ఉపాధ్యాయులు, ఇవాంజలిస్టులు ప్రసాదరావు మీద నిందలు వేయుచు, తమ సంఘములలోనికి వస్తే కొడతామని, కుక్కవలె తిరుగుచు బోధిస్తున్నాడని నిందింప మొదలుపెట్టిరి. వారు నిందించుకొలది వాక్యముచేత బూని యింకా ఎక్కువ సువార్త ప్రకటించెడివారు. లూథర్ మిషన్ అధికారులకు ప్రసాదరావుపై ఫిర్యాదులు చేసిరి. వారు ఆయనను అడిగినప్పుడు ప్రభువు చిత్తం చేయుట నా విధి అని బదులు పలుకగా, ప్రభువు చిత్తం నీకు చెప్పున్నాడా అని పాస్టర్లు, ఉపాధ్యాయులు, ఇవాంజలిస్టులు ఆయనను అవహేళన చేసిరి. ప్రసాదరావు ఈ విషయమై ప్రభువు చిత్తము కొరకు 21 దినములు ఉపవాసముండి ప్రార్థించిరి. ప్రభువు ప్రసాద రావుతో ఈ విధంగా మాట్లాడిరి, 'నీకు వచ్చే నెల జీతం యివ్వరు. మీ యిద్దరు సంపూర్ణ సువార్త సేవలోకి రండి' అని పిలిచిన ప్రభువు పిలుపు ప్రసాదరావుకు భయము కలిగిం చింది. 'ఆర్థికంగా మాకు ఏమీ లేదుగదా ప్రభువా' అని వేడుకొనిరి. అప్పుడు ప్రభువు 'ఐదువేల మందికి ఆహారం పెట్టిన నేను లేనా?' అనిరి. వెంటనే ప్రసాదరావు 'నీ చిత్తము, చేస్తాను ప్రభువా' అని ప్రభువు ఎదుట సాగిలపడిరి. ప్రభువు చెప్పిన మాటలను తన మామగారైన జాన్‌కు తెలియజేసిరి. దేవుని చిత్తము చేయుటలో విధేయత చూపిరి. ఆ నెల జీతమునకు వెళ్ళగా మిషనువారు జీతము యిచ్చుటకు నిరాకరించిరి. ఎందుకనగా 'చుట్టుప్రక్కల గ్రామాలలో పని చేస్తున్న సువార్తికులు, కేటికిష్టులు నీ మీద అర్జీలు పెట్టారు. నీవు ప్రత్యేకమైన ప్రార్థనలు చేస్తూ, బోధలు చేస్తూ, దయ్యాలు వెళ్ళగొడుతూ, రోగులను స్వస్థపరుస్తూ వుంటే చందా అంతా నీకే వస్తుంది. నీవు బోధ చేయటం, స్వస్థతలు చేయటం మానేస్తే జీతం యిస్తాం, లేకపోతే యివ్వం' అని చెప్పారు. ప్రసాదరావు ఆ సమయంలో వారి అధికారులకు ప్రభువు పాపియైన తనను, విగ్రహారాదికుడైన తనను ఏ విధంగా రక్షించారో తన అనుభవ సాక్ష్యాన్ని చెప్పి, ప్రభువు చిత్తానుసారంగా 1951వ సంవత్సరం జూలై 1వ తేదీన ప్రసాదరావు, లూదియమ్మలు తన ఉద్యోగ మునకు రాజీనామా చేసిరి. ఆ పిదప ప్రసాదరావు దంపతులు సంపూర్ణ సువార్త పరిచర్యకు సమర్పించుకొని, అనేక ప్రాంతములలో సువార్త పరిచర్య చేయుచుండిరి.

విజయవాడలో ఒక సంవత్సరము బుక్‌రూములో కుటుంబముతో వుండి పరిచర్య చేయుచుండిరి. ప్రభువు పెట్రోమాక్స్ లైటును ఒకరిని ప్రేరేపించి వైజాగ్ నుండి పంపిరి. ప్రార్థించుటకు, వాక్య ధ్యానమునకు ప్రభువు ప్రసాదరావుకు మంచి సమయమిచ్చెను.

# సువార్తలలోని యేసు కథ



యేసుప్రభువు ఈ లోకములో శరీరధారియైయున్న రోజులలో పాలస్తీనా దేశములో దక్షిణమున యెరూషలేము ఉత్తరమున హెర్మోను కొండ, తూరు సీదోనులు, తూర్పు అంచువరకు సమరియ, గలలియ, యొర్దాను, పడమటి ప్రాంతములలో సంచరించాడు. ఒకరోజు గదరనీయుల ప్రాంతము వెళ్ళి వచ్చాడు అది గలిలయ సముద్రమునకు తూర్పున వున్నది. దెకపొలి ఉత్తరమున ఉన్నచోటికి వెళ్ళాడు. ఇంతవరకు పెరియ ప్రాంతమునకు వెళ్ళలేదు. ఆ ప్రాంతము యొర్దానుకు తూర్పున గలిలయ సముద్రమునకు మృత సముద్రమునకు మధ్యన వున్నది. ఆలయ ప్రతిష్ట పండుగ అయినపోయిన తరువాత, ఆయన సేవ ఈ లోకములో నాలుగు నెలలలో ముగియనుండగా ఆ ప్రాంతము వచ్చాడు.

ఉత్తరమున గిలాదు కొండలు పురాతన మోయాబు దేశము దక్షిణమున వున్నది. ఉత్తరమున దెకపొలి, ఫిలదెల్ఫియా, గెరాసేను, పెల్లా, గదరేనియ పట్టణములు వున్నవి. గెదరా ఆ ప్రాంతపు రాజధాని పట్టణము. దక్షిణములో ఎక్కువ కొండలు వున్నాయి (అంతేకాక పౌలు చెప్పిన అరెత రాజు యొక్క నెబత సామ్రాజ్యము యొక్క పొలిమెర అయియున్నది. బాప్తిస్మము యిచ్చే యోహానును బంధించిన మబారస్ కోట ఇక్కడ వున్నది).

మహా హేరోదు చనిపోయిన తర్వాత అగస్టస్ సీజరు చక్రవర్తి హేరోదు కుమారుడైన అంతిపకు గలిలయతో పాటు పెరియ ప్రాంతము కూడ ఇచ్చాడు. గ్రీకులు, రోమీయుల పరివాస ప్రాంతము. అక్కడ నివసించే యూదులు కూడా మతమార్గ్యమునకు దూరంగ వుంటారు. ఆయన సమరయ ప్రాంతములోనికి సేవార్థమై వెళ్ళే ముందు తన శిష్యులను ఇద్దరిద్దరిగా పంపినట్లు ఇప్పుడు కూడా తన శిష్యులను తనకంటే ముందుగా ఆ ప్రాంతమునకు పంపి వుండవచ్చును. ఈ ప్రాంతములోనే యేసు తన శిష్యులకు ప్రార్ధన చేసే పద్ధతి నేర్పించాడు. ఆ సందర్భములోనే వారికి ఒక కథ చెప్పాడు.

ఒక అర్ధరాత్రి సమయంలో ఒక యింటి తలుపు తట్టబడింది. ఆ యింటి యజమాని తలుపు తెరిచాడు. ఎదురుగా చాలదూరం నడచి నడచి అలసిపోయి వచ్చిన స్నేహితుడు కనిపించాడు. అతనిని లోనికి ఆహ్వానించి మంచి నీళ్ళు ఇచ్చాడు. అతను ఎంతో దూరం ప్రయాణం చేస్తూ రాత్రి విశ్రాంతి తీసుకొని మళ్ళీ వెళతాడని తెలుస్తుంది. ఇంట్లో ఉన్న ఇల్లాలికి కాలుచేతులాడటం లేదు. ఇంట్లో ఒక్క రొట్టె అయినా మిగిలియుండలేదు. మళ్ళీ రొట్టెలు చెయ్యాలంటే పులిసిన పిండి పిసికి పెట్టింది కూడా ఇంకా పొంగటం మొదలవలేదు. సగము పొంగిన పిండితో రొట్టెలు చెయ్యటం కుదరదు. పెనిమిటితో ఆ సంగతి చెప్పింది.

వెంటనే ఇంటి యజమాని ఆలోచనలో పడ్డాడు. ఏం చెయ్యాలో ఆలోచించాడు. చేతిలో ఒక సంచి పట్టుకొని దొడ్డి దారిన చీకట్లో కలిసిపోయాడు. ఏ రాత్రి పూటైనా, ఎటువంటి పరిస్థితిలోనైనా రొట్టెలు బదులులివ్వగలిగిన మిత్రుని ఇంటికి వెళ్ళి చాల నమ్మకంగా తలుపు తట్టాడు. కొంచెంసేపు తట్టగానే ఎవరదీ అంటూ లోపల నుండి స్వరము వినబడింది. మంచినిద్రలో వున్నాడు కాబోలు. పగలు చాలా కష్టపడి అర్ధరాత్రిలో ఎవరైనా అంత తొందరగా నిద్ర లేవలేరు కదా! మళ్ళీ చిన్నగా తలుపు తట్టి 'స్నేహితుడా నేను నీ పొరుగున వుండేవాడను. ఈ అర్ధరాత్రి సమయంలో నా స్నేహితుడొకడు బహు దూరప్రయాణము చేసి మా యింటికి వచ్చాడు. మా యింట్లో తినడానికి ఏమీ లేదు. మూడు రొట్టెలుంటే ఇస్తావా?' అని అడిగాడు. అయితే ఆ స్నేహితుడు లేచి రాకుండానే 'నేను నా పిల్లలు పండు కున్నాము. తలుపులు కూడా తాళం వేశాము. అనవసరంగా బాధపెట్టవద్దు. అయినా ఇప్పుడు లేచి నేను రొట్టెలివ్వలేను' అన్నాడు అని ప్రభఉవు చెప్పాడు. అలా చెప్పి ప్రభువు ఇలా అన్నాడు. 'అతడు తన స్నేహితుడైనందున అతనికి రొట్టెలివ్వక పోయినా మొండిగా అడగటం వలన తప్పక లేచి అతడడిగిన రొట్టెలు ఇస్తాడు. కనుక నేను మీతో చెప్పేదేమంటే 'అడగంటి మీకు లభిస్తుంది. వెదకండి దొరుకుతుంది, తలుపు తట్టండి అది మీ కొరకు తెరచుకుంటుంది. ఎందుకంటే అడిగిన ప్రతి ఒక్కనికి లభిస్తుంది. వెదకిన వానికి దొరకుతుంది. మీలో ఏ తండ్రీ తన కుమారుడు చేపనడిగితే చేపకు బదులుగా పామునిస్తాడు? లేక గ్రుడ్డు నడిగితే తేలునిస్తాడు? మీరు చెడ్డవారైయుండియు మీ కుమారులకు మంచి బహుమతులు ఎట్లా ఇస్తారో మీకు తెలుసు కనుక పరలోకంలో వున్న మీ తండ్రి తన్ను అడిగిన ప్రతివారికి పవిత్రాత్మను తప్పక ఇస్తాడు అని చెప్పాడు

సాక్ష్యము

# సుదీప్త కుమార్ నాయక్

నా పేరు సుదీప్త కుమార్ నాయక్. ఒరిస్సా రాష్ట్రంలోని కందమాల్ జిల్లాలో గల కుర్‌మెన్‌జియా గ్రామానికి చెందిన ఒక క్రైస్తవ తెగలో జన్మించాను. నా తల్లి ఒక పరిపూర్ణమైన క్రైస్తవ జీవితము కలిగిన స్త్రీ. ఆమె కొన్ని నెలల క్రితం మరణించారు. నా తండ్రి, సహోదరులు కూడా క్రైస్తవ జీవితము కలిగిన వారే. మా పూర్వీకులు ప్రకృతినే తమ ఆరాధ్యదైవంగా భావించి పూజించేవారు. కాని తరువాత తరములో మా తల్లిగారి తండ్రి (మా తాత) కంధమాల్ జిల్లాలో బ్రిటీష్ మిషనరీ వారి ఆధ్వర్యంలో పాస్టర్‌గా పని చేశారు. వీరి ద్వారా మా తండ్రిగారి తండ్రి కుటుంబము ప్రభువులోనికి నడిపించబడింది. మా తాతగారి బోధలు మరియు జీవిత విధానము మా కుటుంబాన్ని పరిపూర్ణ విశ్వాసానికి నడిపించాయి. నేను కూడా అదేవిధంగా వారిని అనుసరిస్తూ సి.యస్.ఐ. చర్చికి వెళ్తూ క్రీస్తులో బలపడుతున్నాను.

ఒరిస్సాలో క్రైస్తవులపై జరుగుతున్న మారణహోమానకి వారి యొక్క అరాచక క్రియలకు బాధితులైన వారిలో నేను కూడా ఒకడిని. అలాంటి పరిస్థితులలో క్రీస్తులో బలంగా నిలబడివుండటం అనేది అంత సామాన్యమైన విషయంగా నాకు అనిపించలేదు. అలాంటి గడ్డు పరిస్థితులు, శ్రమలు నాకు చాలా పాఠాలు నేర్పించాయి. అవి నా జీవితాన్ని పూర్తిగా మార్చినాయి అని చెప్పవచ్చు. ప్రస్తుత పరిస్థితులు చాలా కష్టంగా, భరించలేనివిగా తోచినవి. కాని అప్పుడే 'నా కృప నీకు చాలు' అను వాక్యము నన్ను మరింత ఆదరించింది. ఈ పరిస్థితులేవీ నన్ను క్రీస్తు నుండి వేరుపరచలేదు గాని, క్రీస్తుకు మరింత దగ్గరవడానికి సహాయ పడినాయి.

2008 ఆగష్టు 27వ తేదీన నేను నా కుటుంబ సభ్యులతో కలసి నా ఇంటిలో వున్నాను. మేము మాట్లాడు కుంటున్న సందర్భంలో నాకు ఫోన్ వచ్చింది. మా జిల్లాలోని కొంతమంది క్రైస్తవ విశ్వాసులను, కొన్ని కుటుంబాలను హిందూ చాంధసవాదులు ముట్టడించారు అని తెలియజేశారు. అదే సమయంలో నా స్నేహితుడు ఫోన్ చేసి మా గ్రామానికి వచ్చే దారిని కొంతమంది దుండగులు అడ్డగించారు అని చెప్పాడు. వెంటనే నా గృహాన్ని వదలి వీలైనంత త్వరగా వెళ్ళమని చెప్పారు. నేను చాలా భయపడ్డాను. ఈ వర్తమానాన్ని సాధ్యమైనంత వరకు ఇతర విశ్వాసులకు తెలియజెప్పాను. ప్రజలందరూ ఏం చెయ్యాలో తెలియని పరిస్థితిలో భయభ్రాంతులైనారు. కొద్ది నిమిషాలలోనే క్రైస్తవులకు వ్యతిరేకంగా కొన్ని నినాదాలు చేస్తూ ఆయుధాలతో మా వైపు రావడం మేము గమనించాము. మా ప్రాణాలను రక్షించుకోవడం కోసం మా గ్రామానికి దగ్గర్లో వున్న అడవులలోనికి పరుగెత్తడం ప్రారంభించాము. అది సాయంకాల సమయం కావడం వల్ల చీకటి పడుతుండగా ఏ గంటలోనైనా అడవులకు పారిపోవడానికి సిద్ధపడ్డాము. అడవులలోకి పారిపోయి కొంత సమయం అడవిలో దాక్కున్నాము. అడవి చిన్న కొండ మీద వుండటం, మా ఇళ్ళకు దగ్గరగా వుండటం వల్ల మా ఇళ్ళను పగులగొడుతున్న శబ్దం వినగలిగాము.

హిందూ చాంధస వాదులు మా ఇళ్ళను పడగొట్టి, బాంబులతో పేల్చేశారు. కొన్ని గంటలలోనే మా ఇళ్ళన్ని కాలిపోవడం చూశాము. ఆహారం, నీరు లేకుండా రెండు రోజులపాటు ఆ అడవిలో తలదాచుకున్నాము. కొంతమంది వేసుకున్న బట్టలతో, కొంతమంది బట్టలు లేకుండా వుండటం జరిగింది. చిన్నపిల్లలు ఆకలితో ఏడ్వటం నాకు చాలా దుఃఖాన్ని కలిగించింది. అక్కడ రెండు రోజులు గడిపిన తర్వాత కొంతమందిమి ధైర్యం తెచ్చుకొని మా ఇళ్ళను చూడటానికి వెళ్ళడం జరిగింది. మా ఇళ్ళు కూల్చివేయబడి, కాలిపోయి వట్టి బూడిద మాత్రమే మిగిలివుండటచాన్ని చూసి మేము మూగబోయాము. మా ఆస్తిపాస్తులన్నీ పాడుచేయడాన్ని చూసి మా మీదకి దండెత్తి వస్తారనే భయంతో తిరిగి అడవిలోకి పారిపోయాము.

అక్కడ రెండు రోజులు గడిపిన తరువాత ప్రభుత్వం వారు జి.ఉదయగిలో సహాయక బృందాన్ని ఏర్పరచారని విన్నాము. అడవిలో కూడ మమ్మల్ని ముట్టడించే ప్రమాదం వుందని ఎరిగి మేము కొన్ని రాత్రులు నిద్ర కూడా పోని పరిస్థితులు. దేవుని కృపను బట్టి మేము సహాయక బృందం వారి వద్దకు చేరుకోగలిగాము.

(17వ పేజీ తరువాయి...)

మేము ప్రతి వారం ఇంగ్లీషు ఆరాధనకు వెళ్తున్నాము. అప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్కసారి అయినా ఆగలేదు. యేసుని ప్రేమను రూచి చూచిన తర్వాత చాల సంతోషంగా వున్నాము. నేను మా అక్కగారిని కూడ దేవునిలోనికి నడిపించాను. ఆమె కూడ రక్షణ పొందారు. అనుకోకుండా నా పెండ్లి అయిననాటికి మా పెద్ద ఆడపడుచుగారు దేవుని రక్షణలోనికి వచ్చారు. తరువాత మా అత్తగారు, మామగారు కూడ రక్షణలోనికి వచ్చారు. వారు కొమ్ముగూడెం గ్రామములో దేవుని సహాయంతో ఒంటరిగా జీవిస్తున్నారు. ఎప్పటికైనా మా బంధువులందరూ సత్యము తెలుసుకొని రక్షణ పొందాలని నా అభిలాష.

ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరులో మా ఇంగ్లీషు ఆరాధనకు వచ్చే సి.సదాశివన్ అనే సహోదరుడు నా వద్దకు వచ్చి 'హన్నాకృప' మాసపత్రికను ఇచ్చి, 'ఇది మీ భాష పత్రిక కదా' అన్నారు. ఆయన మంచి విశ్వాసి. అరవై సంవత్సరాల వయస్సుంటుంది. 'మీకు ఈ పత్రిక ఎలా వచ్చింది' అని అడిగాను. 'ఎర్నాకుళం ట్రైన్‌లో ఒక వ్యక్తి నాకిచ్చాడు' అని చెప్పాడు. తర్వాత నుండి ప్రతి నెలా 'హన్నాకృప' నాకు ఇస్తుండేవారు.

అక్టోబర్ నెలలో ఆ పత్రిక ఎడిటర్‌గారికి ఉత్తరం వ్రాశాను. ఆయన (కొడవటికంటి) రచనలు నాకు పంపించారు. నేను పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న మా బంధువులకు కూడా హన్నాకృపను పంపించమని వారికి కానుక పంపించాను. వారి ద్వారా ఒక తెలుగు బైబిలును ఇక్కడికి తెప్పించుకున్నాను.

హన్నాకృపలో మా సాక్ష్యము ప్రచురించవలెనని ఎడిటర్‌గారు కోరినందున ఈ సాక్ష్యము పంపిస్తున్నాను. నా సాక్ష్యము మీకు ఆశీర్వాదకరంగా, దేవునికి మహిమ కరముగా వుండాలని ఆ దేవదేవునికి నా వందనములు చెల్లిస్తున్నాను.

ఇట్లు,
**ఉమా లక్ష్మణరావు**, త్రివేండ్రం

---

(18వ పేజీ తరువాయి...)

జేయాలి, అందుకే సమాధి చేయడం. యేసుదేహము సమాధిలో పెట్టబడాలి. మరి అది తిరిగి పునరుత్థాన దినమున బయటికి రావాలి! కాబట్టి, అప్పుడు పునరుత్థానములో, ఎన్నటికీ మరణించని ఆత్మ సమాధిలో నుండి లేచి వచ్చు నూతన శరీరములో తిరిగి కలుస్తుంది. అలా ఆత్మ శరీరము కలిసి తీర్పును ఎదుర్కొని, నిత్యాత్యమంతా పరలోకాన్నో లేక నరకాన్నో అనుభవిస్తుంది.

అందుచేత, దహించడం, క్రైస్తవులకు ఎంచుకొనే ప్రత్యామ్నాయం కాదు! దహించువారు, పునరుత్థాన నిరీక్షణ లేనివారు, కొందరు అనుకోవచ్చు, తను శరీరాన్ని కాల్చివేసిన యెడల పునరుత్థానాన్నీ, రాబోవు తీర్పును తప్పించుకోవచ్చునని. కాని అది అలా కాదు. మరణానంతరం దహించి వేసిన దేహాలను గురించి బైబిల్లో కొద్దిపాటి ప్రస్తావనలే వున్నాయి. ఈ సంధర్భాలలో, శరీరాన్ని దహించివేయడం, తీర్పుకు సంబంధించినదిగా కనబడుతుంది. ఉదాహరణకు : 'ఒకడు స్త్రీని ఆమె తల్లిని పెండ్లి చేసికొనిన యెడల అది దుష్కామ ప్రవర్తన. దుష్కామ ప్రవర్తన మీ మధ్యనుండకుండా వానిని అగ్నితో కాల్చవలెను' లేవీ. 20:14. తరువాత అధ్యాయంలో ఇది కూడా చెబుతున్నది, 'యాజకుని కుమార్తె జారత్వము వలన తన్ను అపవిత్ర పరచుకొనిన యెడల ఆమె తన తండ్రిని అపవిత్రపరచునది. అగ్నితో ఆమెను దహింపవలెను' లేవీ. 21:9.

దేవుడు తన సొంత కుమారుని మరియు బైబిల్లోని భక్తులను కూడ, సమాధి చేయడం యుక్తమైనదిగా చూచినప్పుడు, మనం కూడ మృతులైన మన వారిని తప్పక సమాధి చేయాలి, సమాధి చేయడం క్రైస్తవ సంప్రదాయం. మనము వారిని దహించివేయడం ద్వారా దేవుని నొప్పించడం, లేక ప్రియులైన వారిని అగౌరపరచడం, మనకిష్టం లేదు. క్రైస్తవులు కాని వారు దీనిని అర్థం చేసుకోకపోవడాన్నిబట్టి మేము ఎంతో విచారపడుతున్నాం! అయితే మనకు, మన పునరుత్థాన తోటలు అవసరం. మనకు శ్మశాన వాటికలు అవసరం.

**దేవిడ్ మింగ్స్**
గౌరవ సంపాదకుడు
బైబిలు ఉపదేశిని

# North East West South వార్తలు

## ఆంధ్రాకు ఒరిస్సా క్రైస్తవ శరణార్థుల వలన

ఒరిస్సాలో క్రైస్తవులపై హిందూ మతోన్మాద గుండాల దాడుల వల్ల కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. దీని ఫలితంగా క్రైస్తవ శరణార్థులు, సరిహద్దులు దాటి శ్రీకాకుళం జిల్లాలోకి ప్రవేశిస్తున్నారు. వీరి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని సమాచారం. దక్షిణ భారదేశంలో ఎంతో ఎత్తైన శిఖరం మహేంద్రగిరి అని అందరికీ తెలిసిందే. దీని ఎత్తు సముద్ర మట్టానికి 5600 అడుగులు. ఒరిస్సాలోని క్రైస్తవ శరణార్థులు ప్రాణభయంతో దిక్కుతోటని స్థితిలో ఈ మహేంద్రగిరి పర్వతాన్ని కాలినడకన ఎక్కి ఆంధ్రలోకి ప్రవేశిస్తున్నారు. వీరికి తిండితిప్పలు లేవు, మంచినీరు లేదు. వన్యమృగాల నుంచి రక్షణ వుండదు. గాయాలతో రక్తసిక్తమైన దేహాలతో కొండకోనల్లో నడచి రావడం ఎంత నరక ప్రాయమో ఊహించనలవికాదు. వీరంతా ఒరిస్సాలోని కందమాల్ ప్రాంతంలోని గిరిజన క్రైస్తవులు. ఏ నేరము చేయనివాళు&ళ ఎవరి మీదనూ పోరాడిన వాళ్ళు కాదు. తీవ్రవాదులు అసలేకాదు. మరి ఈ దుర్భర దుస్సహ పరిస్థితి ఏమిటి? హిందూ మతోన్మాదమే అసలు కారణం. దీని క్రూర, పాశవికదాడులే అసలు కారణం. 130 మంది గిరిజన క్రైస్తవులు మందసా మండలం చేరుకున్నారు. పర్వతసానువుల్లో వీరు 20 రోజుల పాటు కాలినడకన ప్రయాణం సాగించారు.

## రాజ్యాంగం యిచ్చిన మత ప్రచార స్వేచ్ఛ తిరుగులేనిది

భారత రాజ్యాంగంలో మూడవ ప్రకరణంలో ప్రాథమిక హక్కులు పేర్కొనబడినవి. వీటిలో 25(1) అధికరణంలో మత స్వేచ్ఛ హక్కునకు సంబంధించిన వివరాలు వున్నాయి. పౌరులందరు భావనా స్వేచ్ఛను కలిగివున్నారు. అలాగే మతానుస్థాన స్వేచ్ఛను, దాన్ని అనుసరించడానికి, ప్రచారం చేసుకోడానికి కూడా స్వేచ్ఛ కలిగివున్నారు. అయితే ఈ హక్కులు సమాజ సుస్థిరతకు, నీతికి, ఆరోగ్యానికి మరియు 25(1) అధికరణంలోని ఇతర అంశాలకు లోబడి వుండాలి.

లౌకిక విధానమంటే, రాజ్య వ్యవస్థకు స్వంతమతం అనేది లేకపోవడమన్నమాట. రాజ్యవ్యవస్థ అనగా ప్రభుత్వం అన్ని మతాలపట్ల సమానభావంతో వ్యవహరిస్తుంది. లౌకిక వ్యవస్థగల దేశంలో ప్రభుత్వం మనిషికి, మనిషికి మధ్యగల సంబంధాన్ని క్రమబద్ధం చేస్తుంది. దేవునిపై మనిషికిగల భావాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోదు. 25 నుంచి 28వ అధికరణం వరకు గల అంశాలు లౌకిక విధానానికి సమగ్రరూపాన్ని ఇచ్చాయి.

ప్రతి పౌరుడు భావనాస్వేచ్ఛను, మతానుష్టాన స్వేచ్ఛను కలిగివున్నాడు. ఒక వ్యక్తి తన భావనకు వీలుగా దేవుని ఆరాధిస్తాడు. అన్ని మతాలను ప్రభుత్వం కాపాడుతుంది. ఏ మత వ్యవహారంలోను తలదూర్చదు. ఆ విధంగా, లౌకిక విధానమనేది దేవునికి అనుకూలము, లేదా వ్యతిరేకము కాదు. ప్రభుత్వ వ్యవహారాలలో దేవునకి చోటివ్వదు. అంతేకాదు, మతంపేరుతో ఎవరిపట్ల ప్రభుత్వం సమభావంతో వ్యవహరిస్తుంది. హిందూ, ముస్లీం, క్రైస్తవ మతాలపట్ల సమదృష్టితో వ్యవహరిస్తుంది.

## క్రైస్తవుల పరువు తీసిన కె.ఎ.పాల్ - అరెస్ట్

కె.ఎ.పాల్ సోదరుల ఆస్తి తగాదా ఎలా వున్నా, క్రైస్తవుల పరువు మాత్రం బజారున పడిందని చెప్పవచ్చు. ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎ.పాల్‌ను విశాఖపట్నంలో పోలీసులు గతనెల 30వ తేదీన నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేశారు. ఆ తర్వాత విడుదల చేశారు. ఈ సంఘటన విశాఖలోనేగాక, రాష్ట్రమంతటా సంచలనం సృష్టించింది. కె.ఎ.పాల్‌కు, ఆయన అన్నయ్య డేవిడ్‌రాజుకు మధ్య ఆస్థి తగాదాలు ఉన్నాయి. ఇవి చర్చికి సంబంధించినవి. కోర్టు విచారణలో కేసు నడుస్తుంది.

(స్వర్ణదీపికి క్రైస్తవ వార్తా పక్షపత్రిక సౌజన్యంతో)